VISALAANDHRA Phone 6376. ఉదయం * * Regd No. H. 203

# విశాలాంధ్ర

సంపుటి 16, సంచిక 194] విజయవాడ 6—10—1966 గురువారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

| | ఏజెంటుద్వారా | పోస్టుద్వారా |
|---|---|---|
| సంవత్సరం | రు. 38 00 | రు 45 00 |
| ఆరు మాసాలు | 19 00 | 22 50 |
| మూడు మాసాలు | 9 75 | 11 25 |
| ఒక మాసం | 3 25 | 3 75 |

కుష్ఠు సమస్త మహా వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
మా లెప్సిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథేరఘురామ గుప్త
అమర జ్యోతి పాడక్ట్స్ మాగాపురం. కర్నూలు జిల్లా

# ఆహార సమస్యపై కమ్యూనిస్టుపార్టీ ప్రత్యక్ష చర్య

## విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పికెటింగ్ : 100 మంది అరెస్టు

### కిలో బియ్యం 69 పైసలకే అమ్మించాలన్న శాంతియుత ఆందోళనపై పోలీసు దమనకాండ

విజయవాడ, అక్టోబరు 5

రోజు రోజుకూ పెరిగిపోతున్న ఆహార పదార్థాల ధరలకు నిరసన తెల్పుతూ కిలో బియ్యం 80 పైసలకు గాక, 69 పైసలకే అమ్మించాలని కోరుతూ, కమ్యూనిస్టు పార్టీ నేడిక్కడ ప్రత్యక్ష చర్య ప్రారంభించింది.

విజయవాడ పట్టణ కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన సబ్‌కలెక్టర్ కార్యాలయంవద్ద నేటి ఉదయం శాంతియుతంగా పికెటింగ్ జరిపిన వందమంది కమ్యూనిస్టు వాలంటీర్లను పోలీసులు అరెస్టు చేశారు.

కిలో బియ్యం 69 పైసలకే అమ్మించాలన్న ప్రజా కోర్కెను తెలుపుతూ శాంతియుతంగా నినాదాలుయిస్తూ సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలోనికి ప్రవేశించడానికి వెళుతున్న వాలంటీర్లను శ్రీ పురుషులనే విచక్షణ లేకుండా పోలీసులు బరబర నిర్దాక్షిణ్యంగా యీడ్చుతూ లాగివేయడంతో అక్కడకు చేరిన ప్రజానీకంలో తీవ్ర సంచలనం వ్యాపించింది.

ఆహార ధరలు విపరీతంగా పెరిగిపోయినందున ప్రజలలో ఎంత తీవ్ర ఆసంతృప్తి ప్రజ్వరిల్లుతున్నదో నేడు విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట కమ్యూనిస్టు పార్టీ ప్రారంభించిన పికెటింగ్ సందర్భంలో వెల్లడైంది. బియ్యం ధర తగ్గించి అమ్మాలన్న నినాదం ప్రజా నినాదంగా ప్రతిధ్వనించింది.

పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు ప్రభృతులు గత 5 రోజులుగా సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రారంభించిన నిరాహారదీక్షతోనే పట్టణంలోని అన్ని తరగతుల ప్రజలలోను ఎంతో కదలిక ఏర్పడింది. నేడు ప్రారంభించిన ప్రత్యక్ష చర్య పట్టణ ప్రజలందరిలో ఎంతో సంచలనం కల్గించింది. వందలాది ప్రజలు పికెటింగ్ జరుపుకున్న బోర్డులు ప్రదర్శనలు జరుపుకుంటూ వచ్చారు. వాలంటీర్లు యిస్తున్న నినాదాలను తాము కూడా అందుకొని యివ్వసాగారు.

నేటి ఉదయం 10.30 గంటలకు విజయవాడ కార్మిక భవనంనుండి వచ్చిన 10 దళాలు వరుస వరుసగా పికెటింగ్‌తో పాల్గొన్నారు.

**శ్రీ గోసుల గంగులు నాయకత్వాన ప్రథమదళం**

శ్రీ గోసుల గంగులు నాయకత్వాన ప్రథమ దళం పికెటింగు జరిపింది. ఈదళం సబ్‌కలెక్టర్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్దకు వెళ్ళగానే పోలీసులు ద్వారాన్నిమూసివేశారు. వీరు లోపలికి ప్రవేశించాలని ప్రయత్నించారు. ఆ ద్వారంపద్దకు కెటింగుదారులు చేరి నెరవేరేదట్లు చేస్తానని సబ్‌కలెక్టర్ చెప్పారు.

తర్వాత పి. డబ్ల్యు. డి. గ్రౌండ్స్‌లో ఎండలో వంచుకొని దాదాపు అర గంటకు పైగా కిలో బియ్యాన్ని 69 పైసలకు అమ్మించాలని నినాదాలు చేశారు.

ఎంతకీ కరిగం మండిపోతున్నప్పటికీ వట్టుల వీక్షకుండా నినాదాలు యిస్తున్న

(మిగతా 5 వ పేజీలో)

### 6 వ తేదీ పికెటింగు దళాలు

విజయవాడ, అక్టోబరు 5

బియ్యం ధరను కిలో 69 పైసలకు తగ్గించాలని నిరాహారదీక్ష కార్యక్రమాన్ని ఐదవ రోజుకూ రేపుకూడ సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద పికెటింగు జరుగుతుంది.

రేపు జరిగే పికెటింగులో కస్తూరిబాయి పేట మాదవరం, లబ్బీపేట, దుర్గాఅగ్రహారం, గవర్నరుపేట, విద్యార్థి, యువజన సంఘాలవెంబడి దళాలు పాల్గొంటాయి.

## వెయ్యి మంది విజయవాడ విద్యార్థుల సమ్మె : సిటీబస్‌లను పెంచాలని కోరుతూ ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రదర్శన

విజయవాడ, అక్టోబరు 5

విజయవాడలో సిటీబస్సులను పెంచాలని డిమాండ్ చేస్తూ వేయిమందికిపైగా స్థానిక ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఈరోజు పట్టణంలో పెద్దప్రదర్శన జరిపారు.

కొత్త సిటీబస్‌లు రాకుండా, నేటి ఉత్తరువులు తెప్పిస్తే కొరతేమంది పాత సిటీ బస్ యజమానుల సంఘ వ్యతిరేక దర్యాప్తు అనమతితా ఈ రోజు విద్యార్థులు సమ్మె చేశారు.

కళాశాల వద్ద మంది ప్రారంభమయిన విద్యార్థుల ఊరేగింపు పట్టణంలో "సిటీబస్‌ల సంఖ్య హెచ్చించాలి. "సంఘ వ్యతిరేక శక్తుల ఆటలు కట్టించాలి" "విద్యార్థులకు సిటీబస్సుల్లో కన్ సెషన్ యివ్వాలి" వగైరా నినాదాలతో, పట్టణ ప్రధాన వీధులగుండా సబ్ కలెక్టరు కార్యాలయానికి వెళ్ళింది. విద్యార్థుల తరపున శ్రీ టి. జగన్మోహనరావు, శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ కె. వి. చలం, శ్రీ కొల్లి నాగేశ్వరరావులు కలెక్టరును కలుసుకొని పట్టణంలో సిటీబస్‌లను పెంచాలని కోరారు.

విద్యార్థి ప్రతినిధులు చెప్పిన విషయాలను విన్న తర్వాత విద్యార్థుల కోర్కెలను ప్రభుత్వానికి అందజేస్తానని, తప్పక విద్యార్థుల కోర్కె నెరవేరేటట్లు చేస్తానని సబ్‌కలెక్టర్ చెప్పారు.

తర్వాత పి. డబ్ల్యు. డి. గ్రౌండ్స్‌లో విద్యార్థుల సభ జరిగింది.

సిటీబస్ ప్రయాణీకుల సంఘం అధ్యక్షులు శ్రీ పిన్నం వీరరామయ్య హైకోర్టు ముందున్న స్టే సిటీబస్ పూర్వాపరాలను గురించి వివరించారు.

కలెక్టరును కలుసుకున్న విద్యార్థి ప్రతినిధులు తమ చర్చల వివరాలను విద్యార్థులకు చెప్పారు.

సిటీ బస్‌ల సమస్య ఏకోఒకటి శీఘ్రవరమ అవసరమయిన ఆందోళన చేయటానికి సిద్ధంగా వుండాలని సభలో విద్యార్థులు తీర్మానించుకున్నారు.

**విద్యార్థి సంఘాల సమావేశం**

విజయవాడలో అనవసర సిటీబస్‌ల పాదనకై చేపట్టవలసిన ఆందోళనగురించి గత రాత్రి విజిత విద్యార్థి సంఘాల ప్రతినిధుల సమావేశం జరిగింది.

విద్యార్థి ఫెడరేషన్, స్టూడెంట్స్ ఆఫ్ సోషియేషన్, తదితర సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పోతరాజు ప్రభృతుల నిరాహారదీక్ష

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబరు 4

ఈ నెల 1వ తేదీనుండి పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ టి వెంకటేశ్వరరావు నాయకత్వాన కిలో బియ్యాన్ని 69 పైసలకు అమ్మించాలని సాగిస్తున్న నిరాహారదీక్షను బలపరుస్తూ నేటి ఉదయం 9 గంటలకు సబ్ కలెక్టరు కార్యాలయం వద్ద పట్టణ మార్క్సిస్టు కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ తమ్మిన పోతరాజు నాయకత్వాన 8 గురు నిరాహారదీక్షను ప్రారంభించారు.

నిరాహారదీక్షను ప్రారంభించిన మిగతా ఇద్దరు శ్రీయుతులు ఉప్పలపాటి రామచంద్రరాజు, ఈతా రామయ్య.

దీక్ష ప్రారంభానికి ముందుగా కొత్తపేటలోని వారి కార్యాలయం నుండి కిలో బియ్యాన్ని 69 పైసలకు అమ్మించాలని, అధికధరలను నిరోధించాలని నినాదాలు చేస్తూ పట్టణ ప్రధాన వీధులగుండా ఊరేగింపు జరిగింది.

నేటి ఉదయం పికెటింగు ప్రారంభం కావడంతోనూ, శ్రీ పోతరాజు ప్రభృతులు నిరాహారదీక్ష కార్యక్రమంలో ప్రవేశించడంతోనూ ఉద్యమం నగరంలో ఆహారాందోళన నూతన దశలో ప్రవేశించింది.

### మాంఛీర్‌లో 144 వ సెక్షను

మాంఛీర్, అక్టోబరు 5

ఊరేగింపులపైన, అయిదు మందికి మించి సమకూడుట మొదలైన మాంఛీరులో నిషేధం విధిస్తూ జిల్లా మేజిస్ట్రేటు 144 వ సెక్షన్ క్రింద ఉత్తర్వు జారీచేశారు.

నగరంలోని కళాశాలలు, పాఠశాలలు రెండు రోజులపాటు మూసివేయ ఇష్టాయి. పోలీసులు వీధులలో గస్తీ తిరుగుతున్నారు.

### అనుబంధ కళాశాలల ఉపాధ్యాయులకు యు. జి. సి. స్కేళ్లు

**ఉన్నత విద్యాశాఖాధికారికి ఉపాధ్యాయుల విజ్ఞప్తి**

హైదరాబాద్, అక్టోబరు 5

అనుబంధ కళాశాలల ఉపాధ్యాయుల అసోసియేషన్ కార్యవర్గం పై అసోసియేషన్ అధ్యక్షులు, శ్రీ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి శ్రీ స్వామి రెడ్డి నాయకత్వాన ఉన్నత విద్యా శాఖాధికారి శ్రీ బుల్లెయ్యను కలుసుకొని, అనుబంధ కళాశాల ఉపాధ్యాయులకు నవరించిన యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ వేతనాలను యివ్వడం అమలుపరచాలని విజ్ఞప్తిచేశారు.

తమ కోర్కెలు తీరకపోతే భారతదేశాన్ని పురోభివృద్ధి చేయడానికి తాము ప్రముఖమైన పాత్ర వహించలేమని చెప్పారు.

మూడు విశ్వవిద్యాలయాలను సంప్రదించి వెంటనే అన్ని కళాశాల ఉపాధ్యాయులకు ఒకే రకమైన ఉద్యోగ నిబంధనలను తయారు చేయాలని చెప్పారు.

ఏడవ నిబంధనలను, వట్టాలను తయారు చేసే అధికారం విశ్వవిద్యాలయాలకు ఉందనీ వాటిని అమలు పరచడానికి ప్రభుత్వానికి తగిన యంత్రాంగం వుండాలని అన్నారు.

## గుంటూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంనుండి ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

గుంటూరు, అక్టోబర్ 5

అత్యంత నహేతుకమయిన సూచనలను సైతం సంఖ్యాబలం వున్నదనే ధీమాతో అధికార పక్షం తిరస్కరించినందుకు నిరసనగా నిన్న గుంటూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

నిన్న సాయంత్రం 5 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల సమావేశం మున్సిపల్‌కౌన్సిల్‌హాలులో చైర్మన్ ఇన్‌చార్జి శ్రీకనక్కాయలఅంకమ్మ అధ్యక్షతన జరిగింది.

పట్టణంలో నీటి సరఫరాను విస్తరించే యుబకు నూతన నివ్వనుని నియమించిన సబ్‌మిటీ రిపోర్టు పక్ష ముందుంచుకూ, 2 లక్షల గాలన్ల నీటిని సరఫరా చేయుచున్న వెంగళాయిపాలెం వాటర్‌వర్క్సును విస్తరింప చేయుటకు, టాంకును నిర్మించుటకు నిమిత్తం 8 లక్షల 34 వేల రూపాయలు మంజూరు చేయవలయునని సూచించారు.

ఈ సూచనపై ప్రతిపక్ష సభ్యులు, కమ్యూనిస్టునాయకులు శ్రీ కనకదుర్గానాగయ్య

(మిగతా 5వ పేజీలో)

## దేశవ్యాపిత ఆందోళనకు విద్యార్థుల సన్నద్ధత

**కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ వైఖరికి అల్లాబాద్ విశ్వవిద్యాలయ విద్యార్థుల నిరసన**

లక్నో, అక్టోబరు 4

విద్యార్థుల పట్ల, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న నిరంకుశవైఖరిని విడనాడి, ప్రజాస్వామిక పద్ధతుల్లో వ్యవహరించకపోతే దేశ వ్యాపితంగా తీవ్ర పోరాటాన్ని ప్రారంభిస్తామని అల్లాబాద్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఈ రోజు హెచ్చరించింది.

అల్లాబాద్ విశ్వవిద్యాలయం విద్యార్థుల జరపబడిన సమావేశం తీర్మానం చేసింది.

ఇంతోసేషియా లక్నియా, దాన్, ఢాకా విద్యార్థులు చేపట్టిన ఐక్యతను ఇక్కడకూడా చేపట్టవలసి వస్తుందనుకూడా విద్యార్థులు అన్నారు.

గోరఖ్‌పూర్‌లో నిన్నటినుంచి యూనివర్సిటీ విద్యార్థులు నిరవధిక సమ్మె ప్రారంభించారు. హయ్యర్ సెకండరీ విద్యార్థులు కూడా నిన్న క్లాసులకు బైకాట్ జరుపుతున్నారు.

ఈ రోజు లక్నోలో జరిగిన పుదనలపై న్యాయవిచారణ జరుపుతామని జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ఎల్. కె. శ్రీవాస్ ప్రకటించారు.

కాన్పూర్‌లో పోలీసులు జరిపిన కాల్పులతో ఉత్తర ప్రదేశ్ అంతటా విద్యార్థుల ఆందోళన నిరంతర తీవ్రమవుతూ వచ్చింది.

రాష్ట్రంలోని ప్రధాన కేంద్రాలన్నింటిలోనూ విద్యార్థులు నిరసన ప్రదర్శనలు నమ్మెలు, ప్రారంభించారు.

బరేలీలో విద్యార్థుల ఆందోళన పట్టుమడిగినా, అల్లరిమూకలు ప్రభుత్వ ఆస్తులను అపార నష్టం కల్గిస్తున్నాయని ప్రభుత్వాధికారులు ప్రకటించారు.

ఆరోగ్యశాఖ గిడ్డంగి నాశనమైన ఈ మూకలు తగలబెట్టాయని, అగ్నిమాపక దళానికి వెళ్ళిన రెండు హెలాను కారులను మరో ఆరోగ్యశాఖ జీపును, మూడు పెట్రోలు బెంకులు బాస్కెట్ బాస్కెట్‌లను అల్లరి మూకలు తగలబెట్టాయని అధికార్లు కనుగు. విద్యార్థులనిరసన ప్రదర్శనతోడ్ పాల్గొన్నారు.

**కాన్పూర్‌లో బస్సుల బంచ్**

కాన్పూర్ పట్టణంలోనూ, చుట్టుపక్కల

(మిగతా 5 వ పేజీలో)

### గోరఖ్‌పూర్‌లో విద్యాసంస్థల మూసివేత

గోరఖ్‌పూర్, అక్టోబరు 5

విద్యార్థుల ఆందోళన పర్యవసానంగా గోరఖ్‌పూర్ 'బంద్'కు ఇచ్చిన పిలుపు దృష్ట్యా జిల్లా మేజిస్ట్రేటు పట్టణంలోని విద్యా సంస్థలన్నిటినీ మూసివేయవలసిందిగా ఉత్తర్వు జారీ చేశారు.

ఇతర నగరాల్లోనూ విద్యార్థులపై పోలీసులు జరుపుతున్న అత్యాచారాలను నిరసన తెలియజేశారు.

ఢిల్లీ, బనారసులను తరు కొంటు కట్టివేయవలసిందిగా వారు విజ్ఞప్తిచేశారు.

అగ్రా విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ నిన్న రాత్రే జిల్లా అంతటా స్కూళ్ళనూ, కళాశాలలను రెండు రోజులపాటు మూసివేయవలసిందిగా పుత్తరువు జారీచేశారు.

### ఆగ్రాలో విద్యార్థి ప్రదర్శన

**జిల్లా అంతటా పాఠశాలలు బంద్**

అగ్రా, అక్టోబరు 5

స్థానిక విద్యార్థులు పేలాడినందు ఈరోజు నగరంలో పెద్ద ప్రదర్శనం జరిపి, కాన్పూర్‌లోనూ, ఉత్తర ప్రదేశ్‌లోని

## నిరాహార వ్రతులపై పైంబాంబు ప్రయోగం

జలంధర్, అక్టోబరు 4

ఇక్కడకు 14 మైళ్ళ దూరంలో వున్న ఫగ్వారా అనేచోట, ఒక జాతీ మిల్లు ముందర నిరాహారదీక్ష చేస్తున్న యిద్దరు కార్మిక నాయకులు, దుండగు లెవరో ఒక పార్సెల్‌లో పెట్టిపంపిన ఒక బాంబు పేలిన ఫలితంగా అక్కడి కక్కడే మరణించారు ఆ సమయానికి వారి దగ్గర వున్న మరో తొమ్మిదిమంది కార్మికులు కూడా తీవ్రంగా గాయపడ్డారు.

బోసస్, కొంచకు కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనపై శ్రీ రాజేశ్వర్, శ్రీ షాదీలాల్ అనే యిద్దరు కార్మిక నాయకులు కొద్దిరోజులుగా పైమిల్లు ముందర నిరాహార దీక్ష జరుపుతున్నారు.

### ఇద్దరి మృతి : పంజాబ్‌లో దారుణం

శ్రీ రాజేశ్వర్ పేర తెలిసిన ఒక పార్సిల్ వచ్చింది. తెరవగానే పరికి అందులోవున్న బాంబు వెంటనే పేలింది. నిరాహార వ్రతులిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. మరో తొమ్మిదిమంది తీవ్రంగా గాయపడ్డారు.

ఈ దురంతం జరిగిన వెంటనే కార్మికులు మొత్తంగా సమ్మె ప్రారంభించారు.

ఈ బాంబు సంఘటనపై దర్యాప్తు జరిపించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నారు.

దక్షిణ వియత్నామ్‌లో

## 3 లక్షలమంది అమెరికా సైనికుల కేంద్రీకరణ

సైగాన్, అక్టోబరు 5

దక్షిణ వియత్నాంలో అమెరికా నేడు 4 వేల మంది సైనికులను దించింది. దీనితో, దక్షిణ వియత్నాంలోవున్న అమెరికా సైనికుల సంఖ్య 319000 కు పెరిగింది.

సైగాన్‌కు 200 మైళ్ళ దూరంలోవున్న కాంట్రాంగ్ వద్ద నలుగవ కాల్పుల విరమణకి వెంచిన మొదటిదశగా ఓడనుండి దిగిందని ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ కొత్త దళంలో రెండు కాల్పుల బెటాలియన్లు యాంత్రిక పరికరాలున్న ఒక బెటాలియన్ పంపుగుండు సామాగ్రివున్న బెటాలియన్ ఒకటి వున్నాయి. దీనిలో మొత్తం దక్షిణ వియత్నాంలోవున్న 4 వ కాల్పుల విరమణ సంఖ్య 10 వేలకు పెరుగుతుంది.

### సోవియట్‌పై చైనా ఆరోపణలు

**అమెరికా సోవియట్ పౌర విమానాల వ్యవహారాలపై**

హాంకాంగ్, అక్టోబరు 5

పౌరవిమానాల వ్యవహారాలపై సంప్రదింపులు ప్రారంభించాలని అమెరికా, సోవియట్‌లు చేసిన విన్నపాన్ని చైనా నేడు విమర్శించింది.

అమెరికా, సోవియట్‌లు రెండు ఏడాదిలో కాంటు సంప్రదింపులు జరిగింపడానికి యిచ్చిన వివరణను సవరించిన వార్తాసంస్థ ప్రకటించింది.

ఏలూరులో

## ఆర్.టి.సి. కార్మికుల నిరాహారదీక్ష కొనసాగింపు

**శ్రీ కృష్ణంరాజు, నాగభూషణంగార్ల ఆరోగ్యం విషమిస్తున్న స్థితి**

ఏలూరు, అక్టోబరు 5

కృష్ణంరాజు వీరికంటిపోయిరంటున నిన్న ఏలూరులో, ఆర్. టి. సి. డిపో హాస్పిటల్‌లో చేర్చారు. శ్రీ నాగభూషణంను మెయింటినెన్సు సెక్షన్ యెదుటగా, ఈ నెల ఈరోజు హాస్పిటల్‌లో చేర్చారు.

2 మందినిరాహారదీక్షప్రారంభించిన ఆర్‌టిసి కార్మికులు, శ్రీ యం. కృష్ణరాజు, శ్రీ నాగభూషణంగార్ల ఆరోగ్యం క్షీణిస్తూ వున్నందున, హాస్పిటల్‌కు చేర్చారు. శ్రీ

ఈ రోజు సత్యాగ్రహంలో 5 మంది చేరారు. డిపోజనల్ కంట్రోలర్‌లో యూనిట్

(మిగతా 5 వ పేజీలో)

విశాలాంధ్ర

# ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికెగాక చైనా ప్రయోజనాలకు సైతం హానికరమైన విధానాలు

## ఆహారమంత్రి - నేలవిడిచిన సాము

అంతర్జాతీయ బియ్యం కమిషన్ 10 వ సమావేశానికి ఢిల్లీలో ప్రారంభోత్సవం చేస్తూ, ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఉపన్యసించారు. ఆహార పంటలలో స్వయం సమృద్ధిని సాధించలేక పోవడానికిఉత్పత్తి పెరగకపోవడం కారణం కాదని నిరూపించేందుకు ప్రయత్నించారు. జనాభా పెరుగుదలయే కారణమని సాకు చూపి, తమ చర్యలను సమర్థించుకోడానికి బహువిధాల తాపత్రయ పడ్డారు.

1950-51 సంవత్సరంలో బియ్యం ఉత్పత్తి కేవలం 2 కోట్ల 6 లక్షల టన్నులు కాగా 1964-65 నాటికి 3 కోట్ల 87 లక్షల టన్నులకు పెరిగిందన్నారు. కాగా మరణాల సంఖ్య వెయ్యింటికి 40 నుంచి 17 తగ్గిపోవడంవల్ల తలసరి ఆయుః ప్రమాణం 27 నుంచి 50 సంవత్సరాలకు పెరిగినందున బియ్యం కొరత అలాగే వుండిపోయిందని గోలపెట్టారు. గతంలో ముతకగింజలను తినేవాళ్ళుకొత్తగా బియ్యం వాడకానికి అలవాటు పడుతున్నందువల్ల కూడ బియ్యం కొరత ఎక్కువయిందన్నారు.

చేయవలసిందంతా తాము చేసినట్లుగా ఒకవైపున ఆత్మసంతృప్తి పడటం, జనాభాపెరుగుదలను నిలుపుచేస్తేగాని ఆహార కొరత సమస్య పరిష్కారం కాదని మరొకవైపున హెచ్చరించడం మంత్రివర్యుని ధ్యేయంగాకన్పించుతుంది.

ఈ ప్రబుద్ధుడు అంతటితో వూరుకోలేదు. సాంద్ర వ్యవసాయ క్షేత్రం అమలు జరిపిన జిల్లాలలో తామునిర్మించినకొత్తరైస్ మిల్లులు జయప్రదమయ్యాయట. ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ అదనంగా భారత దేశానికి 62 కోట్ల రూపాయల సహాయం అందచేయడానికి అంగీకరించిందట. ఆ సొమ్ముతో గంటకు రెండు టన్నుల వడ్లు ఆడేవి 300, గంటకు నాలుగు టన్నులు ఆడేవి 75 మొత్తం 375 బియ్యం ఫ్యాక్టరీలను స్థాపించబోతున్నామని ఆహారమంత్రి గొప్పగా చెప్పుకున్నారు.

ఆహారధాన్యాల కొరతవల్ల ఎంతో బాధపడుతున్నాం. పండిన వడ్లు బియ్యంగా ఆడే మిల్లుల కొరతవల్ల కాదు. ఒకవేళ కొత్త మిల్లుల స్థాపనవల్ల బియ్యం దిగుబడి పెరుగుతుందనుకున్నా వాటిని దేశీయ వనరులను వినియోగించుకుని క్రమేణా నిర్మించుకోవచ్చు. అంతేగాని 62 కోట్ల రూపాయల విదేశ మారకాన్ని ఖర్చు పెట్టి, 375 బియ్యంఫ్యాక్టరీలను కొత్తగా తక్షణమే నిర్మించాల్సిన అవసరం లేదు. ఏది ముందు, ఏది వెనుక అనే యుక్తాయుక్త విచక్షణజ్ఞానం లోపించినపుడే యిలాంటి పథకాలను తలపెట్టడం జరుగుతుంది.

ఉదాహరణకు మన దేశంలో వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన సీటివనరులను ఇంకా పూర్తిగా వినియోగంలోకి తీసుకురాలేదు పంటకాలవలను త్రవ్వి పొలాలకు నీరందించడానికి, సాగు చేసి రైతాంగానికి ఆర్థికస్తోమతు కలుగచేయడానికి తక్షణం పూనుకుంటే, లక్షలాది ఎకరాల భూమిని సాగులోకి తేవచ్చు. ఆహార ధాన్యాల ఉత్పత్తిని వెంటనే పెంచవచ్చు.

కాని విచిత్రమేమంటే, ఆహారమంత్రి సుబ్రహ్మణ్యం పద్ధికుకలలను అలాంటి ఆచరణయుక్తమయిన సంగతులు తోచనే లేదు. ప్రణాళిక ఆహార, వ్యవసాయ వ్యవస్థనుంచి 62 కోట్ల రూపాయల అప్పుతో 375 రైసు మిల్లులను నిర్మించాలని బృహత్ పథకాన్ని వేస్తున్నారు.

పైస్కీము ఆహార మంత్రి స్వంత గారడీయో లేక కేంద్ర ప్రభుత్వ సమిష్టి ఆలోచనతోవేయబడిందో మనకు బోధపడటంలేదు. ఒకవేళ మంత్రివర్గ సమిష్టి నిర్ణయమైనా, శుద్ధ పొరబాటని చెప్పవలసి వస్తుంది.

ఏమంటే కేంద్ర ప్రభుత్వం తగినంతగా నిధులను సమకూర్చనందున నాగార్జునసాగర్ ప్రాజెక్టు పని నవంబరునుండి నిలచిపోయే ప్రమాదం ఏర్పడిందని ఒకవైపున వింటున్నాం. వందకోట్లకు పైగా ఖర్చుతో దాదాపు పూర్తయే దశలో వున్న ఈ ప్రాజెక్టుకు మరో 20 కోట్లరూపాయలు కేటాయించి నట్లయితే 10 లక్షల ఎకరాలు తక్షణమే సాగులోకి తేవచ్చు, కాని డబ్బు లేదనే సాకుతో ఈ కోర్కెను నిరాకరించుట ద్వారా ఒకవైపున కేంద్ర ప్రభుత్వం అపచారం చేస్తుంది. అదే సమయంలో కొత్త బియ్యం మిల్లుల స్థాపనకు 62 కోట్ల ధనాన్ని ఖర్చు చేసేందుకు-నిజంగా తలపెడితే-అంతకంటే మూర్ఖత్వం మరొకటి ఉండబోదు.

అన్ని పార్టీలవారు రాజకీయ విభేదాలతో నిమిత్తం లేకుండా ఆహారమంత్రి సుబ్రహ్మణ్యం స్కీమును నిరసించవలసివుంటుంది.

ఈ ప్రబుద్ధుడు అంతటితో వూరుకోలేదు. సాంద్ర వ్యవసాయ క్షేత్రం అమలు జరిపిన జిల్లాలలో తామునిర్మించినకొత్తరైస్ మిల్లులు జయప్రదమయ్యాయట. ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ అదనంగా భారత దేశానికి 62 కోట్ల రూపాయల సహాయం అందచేయడానికి అంగీకరించిందట. ఆ సొమ్ముతో గంటకు రెండు టన్నుల వడ్లు ఆడేవి 300, గంటకు నాలుగు టన్నులు ఆడేవి 75 మొత్తం 375 బియ్యం ఫ్యాక్టరీలను స్థాపించబోతున్నామని ఆహారమంత్రి గొప్పగా చెప్పుకున్నారు.

ఆహారధాన్యాల కొరతవల్ల ఎంతో బాధపడుతున్నాం. పండిన వడ్లు బియ్యంగా ఆడే మిల్లుల కొరతవల్ల కాదు. ఒకవేళ కొత్త మిల్లుల స్థాపనవల్ల బియ్యం దిగుబడి పెరుగుతుందనుకున్నా వాటిని దేశీయ వనరులను వినియోగించుకుని క్రమేణా నిర్మించుకోవచ్చు. అంతేగాని 62 కోట్ల రూపాయల విదేశ మారకాన్ని ఖర్చు పెట్టి, 375 బియ్యంఫ్యాక్టరీలను కొత్తగా తక్షణమే నిర్మించాల్సిన అవసరం లేదు. ఏది ముందు, ఏది వెనుక అనే యుక్తాయుక్త విచక్షణజ్ఞానం లోపించినపుడే యిలాంటి పథకాలను తలపెట్టడం జరుగుతుంది.

ఉదాహరణకు మన దేశంలో వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన సీటివనరులను ఇంకా పూర్తిగా వినియోగంలోకి తీసుకురాలేదు పంటకాలవలను త్రవ్వి పొలాలకు నీరందించడానికి, సాగు చేసి రైతాంగానికి ఆర్థికస్తోమతు కలుగచేయడానికి తక్షణం పూనుకుంటే, లక్షలాది ఎకరాల భూమిని సాగులోకి తేవచ్చు. ఆహార ధాన్యాల ఉత్పత్తిని వెంటనే పెంచవచ్చు.

కాని విచిత్రమేమంటే, ఆహారమంత్రి సుబ్రహ్మణ్యం పద్ధికుకలలను అలాంటి ఆచరణయుక్తమయిన సంగతులు తోచనే లేదు. ప్రణాళిక ఆహార, వ్యవసాయ

## 'సాంస్కృతిక విప్లవం' పేరుతో జరుగుతున్న ఘటనలపై తూర్పుజర్మనీ సోషలిస్టుయూనిటీ పార్టీనాయకుని తీవ్రవిమర్శ

చైనా కమ్యూనిస్టుపార్టీ 11 వ విస్తృత సమావేశంపై మాపార్టీపత్రిక, కేంద్ర కమిటీ ప్రకటన రూపంలో వెలువరించాలని నిర్ణయించాము. ఏమంటే, చైనాపార్టీ విస్తృత సమావేశం, మార్క్సిస్టు వ్యతిరేక విధానాలను విచ్ఛిన్నకర దర్శనం పేరుపెట్టి పునరుద్ఘాటించింది. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రపంచ శాంతికి, జాతీయ, స్వాతంత్ర్య, సోషలిజాలకు హానికరమైన ఈ విధానాన్ని చైనా పార్టీ నాయకులు చాలా కాలంగా అనుసరిస్తూ వచ్చిన విషయం విదితమే.

సెప్టెంబరు 4 న "న్యూయార్క్ టైమ్స్" పత్రికలో మొదటి ప్రకటన చేశాము.

వియత్నాం ప్రజా పోరాటంవల్ల అండదండలుగా సమష్టి కార్యాచరణ అమలు జరపాలని కమ్యూనిస్టు కార్మిక పార్టీలు చేస్తున్న ప్రతిపాదనలను మొండిగా త్రోసిపుచ్చటం ద్వారా, చైనా పార్టీ విస్తృత సమావేశం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతకు తీవ్రమైన హాని కలిగించిందని, సామ్రాజ్య వ్యతిరేక శక్తుల సంఘీభావానికి భంగం కలిగించిందని, మే మా ప్రకటనలో పేర్కొన్నాము.

అదే సమయంలో చైనాపార్టీ విస్తృత సమావేశం, సోవియట్ వ్యతిరేక దాడిని తీవ్రతరంచేసింది. చైనా నాయకులు సాగిస్తున్న సోవియట్ వ్యతిరేక దాడిలో ఒక ఉద్దేశం ఉంది. సమష్టి కార్యాచరణ ప్రతిపాదనను నిరాకరించటంద్వారా చైనా నాయకులు, వియత్నాంకు, సోషలిజానికి, జాతీయ విమోచన ఉద్యమాలకు, ప్రపంచ శాంతికి, తీవ్రమైన హానికలిగిస్తున్న వాస్తవాన్ని కప్పిపుచ్చేందుకు, సామ్యవాద వ్యతిరేక శక్తులలో భ్రమలు కల్పించాలని సామ్రాజ్యవాదులు చేస్తున్న ప్రయత్నాలను ఆచరణలో చైనా నాయకులు తోడ్పడుతున్న వాస్తవాన్ని కప్పిపుచ్చేందుకు మాత్రమే చైనానాయకుల సోవియటు వ్యతిరేకదాడి ఉద్దేశమై ఉంది.

అమెరికా, రష్యాలు ఒప్పందం చేసుకున్నాయనే అవమానకరమైన అబద్ధాన్ని ప్రచారం చేస్తున్న ఈ వర్గాలే, లెనిన్‌పార్టీబన సోవియట్‌పార్టీపై తాముచేస్తున్నదాడిద్వారా వియత్నాంకు, అండదండలు ఇవ్వడంలో సమష్టి కార్యాచరణకు ఆటంకం కలిగించటం ద్వారా, అమెరికన్ దురాక్రమణ దాడులకు వారి కీలుబొమ్మలకు ఆచరణలో సాయపడుతున్నారు.

సాంస్కృతిక విప్లవం అని పిలవబడుతున్న ఉద్యమ పరిణామాలను మా పార్టీ ఎంతో ఆశ్చర్యంతో, దిగ్భ్రాంతితో పరిశీలిస్తున్నది. ఈ ఉద్యమాన్ని రెచ్చగొట్టినదే చైనా పార్టీ 11వ విస్తృత సమావేశం చేసిన ముఖ్యమైనపని.

ఈ ఉద్యమ సందర్భంలో జరిగిన అనేక అందరికీ తెలిసినదే. తొందరపాటు హానికరమైన అపూర్వ ఘటనలనుమా పాత్రికలు ప్రకటించాయి.

### సోషలిస్టు వ్యతిరేక అత్యాచారాలు

చైనా పార్టీ నాయకులు, కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం అనే పేరును దుర్వినియోగం చేస్తూ, ఇలాంటి సోషలిస్టు వ్యతిరేక అత్యాచారాలకు ఎందుకు పాల్పడుతున్నారు అని మా పార్టీసభ్యులు ఎంతో ఆందోళనతో ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై మా పార్టీ పొలిట్‌బ్యూరోప క్రామిక(ప్రజలసుండి ఎన్నో ప్రశ్నలు వచ్చాయి. జర్మన్ ప్రజా రిపబ్లిక్ ప్రజలకు,చైనా ప్రజల వల్ల గల సోదరభావం. అదే సమయంలో చైనా నాయకులు మార్క్సిజం లెనినిజాన్ని, 1957, 60 సమావేశాల సంయుక్త ప్రకటనను త్రోసిపుచ్చి, చైనా ప్రజల విప్లవ విజయాలకే ప్రమాదం తెచ్చిపెడుతున్నారనే ఆందోళనలు ఈ ఉత్తరాల ద్వారా వ్యక్తమౌతున్నవి.

చైనా పార్టీ కేంద్రకమిటీ 11 వ విస్తృత సమావేశాన్ని గురించి ప్రచురించుండిన సమాచారాన్ని ఆధారం చేసుకుని పై ప్రశ్నలకు ఈక్రింది విధంగాసమాధానాలుచెప్పవచ్చు.

కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం అని పిలువబడుతున్న ఈ ఉద్యమం కొంతమంది చైనాపార్టీనాయకులుఅకాలంలో ప్రారంభించిన నిష్పంచమైన వర్గపోరు. చైనాలోఎట్టు బడిదారీ వ్యవస్థనుండి సోషలిస్టు వ్యవస్థకు మారే దశలో అనేకమైన జటిల సమస్యలను ఎదుర్కోవలసిఉంది. కాగా కొంతమంది చైనా నాయకులు సోషలిస్టు నిర్మాణానికి సంబంధించిన భౌతిక సూత్రాలను, మార్క్సిజం లెనినిజాన్ని, పార్టీ అంతరంగిక జీవితాన్ని గురించిన లెనిన్ మూల సూత్రాలను, కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాలను, సోషలిస్టు సమాజ స్వామ్య, సోషలిస్టు న్యాయ సూత్రాలను, పూర్తిగా త్రోసిపుచ్చుతున్నారు. కేవలం, సైనిక పరిపాలన సంబంధమైన అజమాయిషీ ద్వారానూమొత్తం సమాజవ్యవస్థపైపైతనం ద్వారానూ, పరివర్తనాదళం చెందిన సమస్యలను పరిష్కరించాలనే విపలయత్నం చేస్తున్నారు.

### 1956 లో

1956 లో చైనాపార్టీ 8 వ మహాసభ జరిగింది. చైనా ప్రజారిపబ్లిక్‌లో సోషలిస్టు నిర్మాణం కొన్నివత్సరాలుగాని పూర్తికాదని కనుక తొందరపాటు తగదని అనుహసభలో చైనాపార్టీ నాయకత్వం పేర్కొన్న విషయం మనకు తెలిసినదే. తొందరపాటు హానికర మనుహదా ఆనాడు చైనాపార్టీ నాయకత్వం పేర్కొన్నది. కాని 8వ మహాసభ నిర్దేశించిన ఈమార్గాన్ని 1958లో చైనాపార్టీ నాయకత్వం విస్మరించింది. జాతీయ దురహంకారం,అత్యాశలతో ప్రేరేపించబడి, చైనాపార్టీ నాయకత్వం సెద్దముందంజ విధానాన్ని చేపట్టింది. జాగ్రత్తమైన ముందంజల పేరుతో, అనతి కాలంలో,చైనా ఆర్థికంగా అతిశక్తివంతమైన దేశంకాగలదని, సోషలిజంనుండి కమ్యూనిజానికిసెందే పరివర్తన సమస్యను పరిష్కరించిన మొదటి దేశంకాగలదని వారి ఆశ ప్రపంచ విప్లవానికి చైనా కేంద్రమని వారి నాయకులు ప్రకటించి ఉన్నారు కూడా.

ఈ దుస్సాహసిక విధానం పూర్తిగా విపలమైంది. చైనాలో, అతిజటిలమైన ఆర్థిక అంతరంగిక సంక్షోభం ఏర్పడింది. ప్రకృతి సిద్ధమైన ఆపదలవలన ఈ సంక్షోభంమరింత తీవ్రమైంది. ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో, చైనా ఒక్కసారిగా కొన్ని ఏండ్లు వెనుకకు నెట్టబడ్డది. ఈ వైపల్యాలు దృష్ట్యా తమ అంతరంగిక,ఆర్థిక విధానాలలో కొన్ని స్వల్పమైన సవరణలను చైనా నాయకులు చేసుకోక తప్పలేదు. కాని సాధారణ విధానాన్ని మాత్రం వారు వదలలేదు. క్రమబద్ధం చేసే దర్శల పేరుతో ప్రజా కమ్యూన్లను పునర్వ్యవస్థీకరించారు. జాతీయ ఆర్థిక విధానంలో కొట్టబడ్డినట్లు కనబడే కొన్ని లోటుపాట్లను తొలగించారు. ఈ భౌతికమైన ప్రతిపలాలను కలిగించాలనే సూత్రాన్ని కొంతవరకు అమోదించారు. ఈ సర్దుబాట్లు ఫలితంగా 1963 లో ఆర్థిక పరిస్థితి కొంత దారుణపడ్డది. కాని, సోషలిస్టు సమాజ నిర్మాణ సమస్యలను మార్క్సిజం లెనినిజాల ప్రాతిపదికపై పరిష్కరించుటలో మాత్రం చైనాపార్టీ నాయకత్వం విపలమైంది. చైనా నిర్దిష్ట పరిస్థితులకు మార్క్సిజం, లెనినిజం సూత్రాలను వర్తింపచేయడానికి బదులు సామాజిక పరిణామాన్ని స్వీయ మానసిక, ప్రాపకాలజ్ఞపద్ధతులలో పరిష్కరించ యత్నించారు. దాంతోపాటు చైనా పార్టీ నాయకత్వం, జాతీయ దురహంకార అగ్రరాజ్య విధానాన్ని విదేశాంగ వ్యవహారాలలో మరింత తీవ్రంగా అనుసరించసాగింది.

తూర్పు జర్మనీకిచెందిన సోషలిస్టు యూనిటీపార్టీ 13 వ కేంద్ర కమిటీ సమావేశం, సెప్టెంబరు 3 వ వారంలో జరిగింది. ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడైన కామ్రేడ్ గుంటర్ మిట్టాగ్ 'చైనా సాంస్కృతిక విప్లవం'పై ఆ సమావేశంలో ఒక నివేదిక ఇచ్చారు. ఆ నివేదికలోని కొన్ని భాగాలను దిగువ ప్రచురిస్తున్నాము. (వి. సం.)

చైనా ప్రజారిపబ్లిక్ శక్తిని, సామర్థ్యాన్ని, పలుకుబడిని అతిగా అంచనావేసుకుని చైనా ప్రభుత్వం వ్యవహరించడంతోనే.

### ఆఫ్రికా-ఆసియా దేశాల కూటమికి యత్నం

తమ నాయకత్వాన ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాల కూటమినొకదానిని ఏర్పరచడంద్వారా ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో నాయకత్వం సంపాదించాలని' తద్వారా ప్రపంచ రాజకీయాలలో ఒక నిర్ణాయకమైన అగ్ర రాజ్యంగా రూపొందాలని చైనా నాయకుల ఏకైక లక్ష్యం. తమ విదానాలన్నిటినీ ఈ ఏకైక లక్ష్యసాధన దృష్టిలోనే చైనా నాయకులు రూపొందించుకోసాగారు.

సామ్రాజ్యవాదంతో నిజంగా పోరాడకపోగా, ఆదర్శప్రాయమైన సోషలిస్టు నిర్మాణంద్వారా జాతీయ సామాజిక విమోచన ఉద్యమాలను, ప్రజా పోరాటాలను బలపర్చకపోగా, మార్క్సిజం - లెనినిజం సూత్రాలను మరింతగా చైనా నాయకులు విసర్జించారు, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న సోవియట్ పార్టీ నాయకత్వంపై తమ ప్రధానమైన దాడిని చైనా నాయకత్వం కేంద్రీకరించింది. తమ కేంద్ర కమిటీ 11 వ విస్తృత సమావేశంలో చైనాపార్టీ నాయకత్వం, సోవియట్‌పై దాడిని తీవ్రతరం చేసేవర్యలను చేపట్టింది. చైనా నాయకుల ప్రకటనలు, వారి ప్రత్యక్ష కార్యాచరణను చూసినట్లయితే, ఆ నాయకులలో కొందరు అమెరికా సోవియట్ లమధ్య ప్రత్యక్ష ఘర్షణ ప్రారంభం కావాలని,కోరుతున్నారని విదితం కాగలదు. ఈ "రెండు పెద్ద పులులు పోరాడు కుంటూఉంటే కొండపై నుండి తాము చూడవచ్చునని' వారిఅభిలాష.

### భారత్ పై దాడి

సరిహద్దు సమస్యలను ఆధారంగా చేసుకుని, చైనా నాయకులు భారతదేశంపై తమ ఆయుధాలను ప్రయోగించారు. కాశ్మీర్‌పై భారత పాకిస్తాన్ దేశాల మధ్య ఏర్పడిన కలహాన్ని ప్రజ్వలించ చేయటానికి, చైనా నాయకులు ప్రయత్నించారు. కాశ్మీరులో ఒప్పందంపై దుష్ప్రచారం సాగించారు. ఇండోనేషియా పార్టీ కార్యకర్తలకు చైనా పార్టీనాయకులు తప్పుడు సలహాలిచ్చి పోరాటాన్ని పట్టించారు. ఈ పోరాటాల ద్వారా ఇండోనేషియా కమ్యూనిస్టుపార్టిపై దారుణమైన హత్యాకాండను సాగించేందుకు ఆదేశంలోని అభివృద్ధి నిరోధక శక్తులకు అవకాశం లభించింది.

ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాల సంఘీభావ ఉద్యమాన్ని చైనా నాయకులు బలహీనపరుస్తున్నారు. మా పార్టీమైన సోషలిస్టు యూనిటీ పార్టీకి, సోవియట్ పార్టీకి మధ్య విభేదాలు కల్పించాలని విపలప్రయత్నం చేస్తున్నారు.

హానికరమైన ఈ విధానం సహజంగానే, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీల ప్రతిఘటనను ఎదుర్కొన్నది.

అంతేకాదు బాధ్యతగల సామ్రాజ్య వ్యతిరేక ప్రజాతంత్ర శక్తుల ప్రతిఘటనను కూడా ఎదుర్కొన్నది. వీటి ఫలితంగా చైనా విధానాలు పూర్తిగా పరాజయం పొందాయి. చైనా పార్టీ, చైనా ప్రభుత్వం, ఆనాటి కానాడు ఒంటరిని కాసాగింది.

సోవియట్ యూనియన్‌కు, ఇతర సోషలిస్టు దేశాలకు మధ్య చీలికలు కల్పించాలని చైనా నాయకులు చేసిన యత్నాలు విపలమైనాయి. ప్రపంచ వ్యవహారాలలో సోవియట్ పార్టీకి సోవియట్ యూనియన్‌కు గల పలుకుబడిని, పెరుగుతున్న శక్తి సామర్థ్యాలను, సోవియట్ పార్టీ 23 వ మహాసభ నిరూపించింది.

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలోనూ, అంతర్జాతీయ ప్రజా సంస్థలలోనూ, జాతీయ విముక్తి ఉద్యమాలలోనూ, చైనా పార్టీ పలుకుబడి క్షీణించింది.

### పార్టీలో విభేదాలు

పైదేశీక, అంతరంగిక విధానాలలో చైనా పొందిన అపజయాలు, సహజంగానే, చైనా ప్రజలకు ఆందోళన కలిగించాయి. చైనా పార్టీలో, కేంద్రపార్టీ నాయకత్వ స్థాయివరకు విభేదాలు తలెత్తాయి.

పార్టీలోపెరుగుతున్న వ్యతిరేకతను అణచివేయటాని 1964 లోనూ, 1965 లోనూ చైనా నాయకత్వం ప్రయత్నించింది.

చైనా పత్రికా వార్తల ననుసరించి, 1966 మొదట్లో సైన్యంలో పనిచేసే రాజకీయ ఉద్యోగుల సమావేశం ఒకటి జరిగింది. ఆ సమావేశంలో సైనిక శాస్త్రంపట్ల విశేష శ్రద్ధచూపు, ప్రజాయుద్ధాన్ని గురించిన మావో ఆలోచన విధానాన్ని అశ్రద్ధ చేసేధోరణి తలెత్తింపట. ఈ పోరణిని ఆ సమావేశం తీవ్రంగా ఖండించినట్లు కూడా వార్తలు తెలియజేశాయి. దీనిని బట్టి ఒక విషయం స్పష్టమౌతున్నది.

రాకెట్లు, అణు ఆయుధాలు రూపొందిన ఈ యుగంలో సైనిక సాంకేతిక శాస్త్రంలో పెద్ద విప్లవం వచ్చింది. ఆ దృష్ట్యా పెక్కుమంది చైనా సేనానులు మావో, లిన్‌పియావోలు ప్రతిపాదించిన సిద్ధాంతాన్ని అమోదించలేదు. అమెరికా చైనాపై దాడి చేసినా "ప్రజాయుద్ధ మహా సాగరంలో" అమెరికా దురాక్రమణ దాడులను ఈడ్చి వారిని ముంచివేయవచ్చునని మావో, లిన్‌పియావోల ప్రతిపాదన.

పైన్యంలో విమర్శకుల నోరు నొక్కిన తమవారి, వారిని బహిరంగంగా అవిశ్వసించిన తర్వాత, పొలిట్‌బ్యూరో సభ్యులు, రక్షణమంత్రిఅయిన లిన్‌పియావో నాయకత్వాన సైనిక నాయకత్వం క్రామిక సాంస్కృతిక మహావిప్లవానికి పూర్వ తీసుకున్నది. ముఖ్యులయిన వార్డు నాయకులను విమర్శించుచూ సైనిక పత్రికల్లో మొదట వ్యాసాలు రావటం ప్రారంభమయింది

(సశేషం)

## మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి చెందిన సోదరులు నిందలు దుర్భాషలను మానుతారా ?

కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఐక్యత ఏర్పడకుండా భారత కమ్యూనిస్టు పార్టీ అడ్డు కొంటున్నదని తూలనాడుతూ "రివిజనిస్టు మహాశయులారా : కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఐక్యతను మరింత పటిష్టం చేస్తారా ?" అనే శీర్షకతో తమపార్టీ వారపత్రిక పీపుల్స్ డెమొక్రసీలో ఇ. యం. యస్. నంబూద్రిపాద్ ఒక వ్యాసం వ్రాశారు దీని అనువాదం "జనశక్తి" సెప్టెంబరు 6 వ తేదీ సంచికలో ప్రచురించారు. వామపక్షాల ఆగస్టు తీర్మానం పర్యవసానంగా వ్యక్తమవుతున్న ఐక్యతా వాతావరణాన్ని కలుషితం చేస్తున్న ఈ నిందా ప్రచారం ఎలా అభాండాలతోను. అసత్యాలతోనూ కూడుకొని వున్నదో వివరిస్తూ శ్రీ భూపేష్‌గుప్త ఇచ్చిన సమాధానం ఒకటి, రెండు భాగాలు నిన్న ఇచ్చాం. ఆఖరు భాగం నేడిస్తున్నాం.

ఇక ప్రజాసంఘాలసంగతి :వీటినిగురించి ప్రస్తావిస్తూ సోవిల్ డిమాక్రటిక్ పార్టీచాలాగడ ఉపయోగించిన 'దీరిక', 'విచ్ఛిత్తి' మొదలగు "పాత ఎత్తుగడల"ను మా పార్టీ నేడు "ఉపయోగిస్తున్న"ట్లు ఆయనపార్టీ మామూలుగా మోపుతున్న నిందలన్నీ నంబూద్రిపాద్ ఎ. ఐ. టి. యు. సి. లో పనిచేస్తున్న మా పార్టీవారిపై మోపారు. క్రింద్రిసంస్థల యొక్క వాటిలో సంఘటితమైన కార్మిక బాహుళ్యం యొక్క ప్రజాస్వామిక హక్కులను నిరాకరించడానికై ఎ.ఐ.టి.యు.సి. కేంద్రాన్ని చేజిక్కించుకోవడానికి నంబూద్రిపాద్ ఆరోపణ, ఈ ఆరోపణలు కొత్తవేమీ కావు. ఉదాహరణకు బొంబాయిలో జరిగిన ఎ.ఐ.టి.యు.సి. 27 వ మహాసభలో ఇవే ఆరోపణలు చేయబడ్డాయి. వీటిని ఆ సమావేశం అత్యధిక మెజారిటీతో నిరాకరించింది. అయినప్పటికీ, ఎఐటియుసి నాయకత్వంహాంచేక మిటీలలో వున్న నంబూద్రిపాద్‌పార్టీ సభ్యులు, కావాలంటే ఈ ఆరోపణలను మళ్ళీ ఆయా కమిటీలలో తీసుకరావచ్చు. వారికి సంబంధించిన రంగంలో నంబూద్రిపాద్ జారవిడ నవసరంలేదు: నిజం చెప్పవలసిస్తే, ఒక ప్రజాసంఘం అంతరంగిక వ్యవహారాలలో ఆయన జోక్యం కలిగించ కోనవసరంలేదు. ఈ విధంగా బహిరంగంగాఎ.ఐ.టి.యు.సి. నాయకత్వంపై దాడిచేయడం ప్రజాస్వామిక ప్రవర్తనాలను తృణీకరించడమే. ఇది ఆ ప్రజాసంఘ ఐక్యతను హాని కలిగించేచర్య. ఇది రెచ్చగొట్టే చర్య: ఆ సంస్థను విచ్ఛిన్నంచేయవలసిందిగా అందులోని వారిని పురికొల్పేచర్య.

తమ పార్టీవారు ఎ. ఐ. టి. యు. సి లో మైనారిటీవర్గంగా వున్నారు కాబట్టి, ఆ సంస్థ కార్య నిర్వహణలో వారికి పీలా అధికారం ఇవ్వాలని నంబూద్రిపాద్ కోపడుతున్నట్లుంది. ఎ. ఐ. టి. యు. సి బొంబాయి మహాసభ "కొద్దిరోజుల్లో" వాయిదా వేయబడలేదని నంబూద్రిపాద్ చేస్తున్న ఆరోపణ నిరాధారమయినది.

అఖిల భారత స్థాయిలో ఏర్పాటయిన ఈ మహాసభను వందలాది యూనియన్‌లు ముందుగా సన్నాహాలు చేసుకున్నాయి. అటువంటి సభను ఆఖరు నిమిషంలో ఒక పర్యావసానాలు వాయిదా వేయడం సాధ్యం కానిది. అదిలో 1965 డిసెంబరులో జరవాలని ఏర్పాటయిన ఈ మహాసభ, అంతపరకు జైలులో వున్న మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీకి చెందిన కార్మిక నాయకులు పాల్గొనడానికి వీలుగా 1966 మేనెలకు వాయిదా వేయబడినదే నంగతి యీపత్రికార్యాధ్యక్షునికి తెలుసు. ఎక్కువలయిన ఆ నాయకులంతా బొంబాయి మహాసభలో పాల్గొన్నారు. అయితే, మహాసభలో వారి పాల్గొనటాన్ని (రేడ్ యూనియన్ సూత్రాల పద్ధతిని, (రేడ్ యూనియన్ ఉద్యమంలో ప్రజాస్వామ్యంపద్ధతిని వారికి అర్థే గౌరవ మున్నట్లు చెప్ప లేము.

అనుబంధ రుసుం బకాయిల సమస్యను ప్రస్తావిస్తూ నంబూద్రిపాద్ ఇలా రాస్తున్నారు: "బకాయిలవిషయంలో కొన్ని సౌకర్యాలు కావాలనే విజ్ఞప్తిహూడా ఇదే విధంగా తిరస్కరింపబడింది."

ఈ సమస్యను ఎ. ఐ. టి. యు. సి. జనరల్ కౌన్సిల్‌లో చర్చించారు. అనుబంధ రుసుం బకాయిలు చెల్లింపలేనందు కారణంతో 27 వ మహాసభలో పాల్గొనకుండా ఏ యూనియన్‌ను నిషేధించలేదని జనరల్ కౌన్సిల్ సమావేశ పత్రాలలో నమోదై వుంది. పోటీ యూనియన్లను, వారి విచ్ఛిన్న కార్యకలాపాలను ఏ. ఐ. టి. యు. సి. గుర్తించాలని నంబూద్రిపాద్ కోరడం విచిత్రంగా వుంది. రేడ్ యూనియన్ ఐక్యతను రక్షించడమంటే ఇదే అని ఆయన భావం. "రివిజనిజం"తో పోరాడుటనే పేరుతోపోటీ యూనియన్లను ఏర్పరుస్తున్న తన పార్టీవారు వాటిని రద్దుచేసి, మాతృసంస్థలకు తిరిగివచ్చి ప్రాథమిక రేడ్‌యూనియన్ ప్రజాస్వామ్యానికి కట్టుబడి వుండవలసిందిగా నంబూద్రిపాద్ ఎందుకు సలహాయివ్వరు?

### పెద్దకబుర్లు

ఎ. ఐ. టి. యు. సి ఐ. యన్. టి. యు. సి., హెచ్. యం. ఎస్., హెచ్. ఎమ్. ఎస్. యు. టి. యు. సి. మొదలగు వేరు వేరు కేంద్ర రేడ్‌యూనియన్‌సంస్థలు పున్నందువల్ల..."బహ్యపోరాటాలకు విస్కృతి యేర్పడుతున్నయి..." అని నంబూద్రిపాద్ సరిగానే పొక్కి చెప్పుతున్నారు. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ సభ్యులు ఈ చిక్కులను ఇనుమడింపజేయకుండా వుండే పనిచిత కదా? ఎ. ఐ. టి. యు. సి.లో తమ పార్టీవారికి మెజారిటీవున్నదనే భ్రమతో ఆ సంస్థలో కామ్రేడ్ యస్.ఎ. డాంగే నాయకత్వాన్ని సవాలు చేస్తూ కొన్ని నెలల క్రితమే నంబూద్రిపాద్ పార్టీ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసిన విషయం అందరికీ తెలుసు.

ఎ.ఐ.టి.యు.సి.లో వారి బలంలోని బంధారం బొంబాయి మహాసభలో బట్టబయలయింది. మార్క్సిస్టు కమ్యూనిస్టు వాదా, మరికొన్ని ఇతర పార్టీలవారు కలసి తమ కమ్యూనిస్టు ప్రతినిధులో 23 శాతాన్ని సమీకరించడమే గమనార్హమయింది. అన్నపు వారికి రివిజనిస్టు మహాశయులు ఎ.ఐ.టి.యు.సి జనరల్ కౌన్సిల్‌లోనూ, కార్యవర్గంలోనూ తగినన్ని స్థానాలు కేటాయించవలసివచ్చింది. వారిపన్న బలానికన్నా ఎక్కువ స్థానాలే యివ్వబడ్డాయి.

### అఖిల భారత కిసాన్‌సభ

నిబంధనావళి ప్రకారం 1964, 1965 సంవత్సరాల్లో జరిగిన రైతు మహాసభల్లో ఎన్నికయిన రాష్ట్ర, జిల్లా రైతు సంఘ కమిటీలను ఒక్కటంటే ఒక్కటి కూ

# రేడియో

శుక్రవారం అక్టోబరు 7
శక 1888 ★ ఆశ్వయుజ 15

## విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6-10 భక్తిరంజని; 6-40 ఆం. వా; 6-45 సూక్తిముక్తావళి; 6-50 బజారు ధరలు; 7-00 తె. వా; 7-15 గాంధీమార్గము; 7-40 వయొలిన్; 8-00 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 హైదరాబాదు; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 మాధ్యమిక పాఠశాలలకు; 12-05 నిలయ విద్యాసమీక్ష; 12-30 కార్మికులకు; 1-00 వనితావాణి శ్రీలత కార్యక్రమం; 1-30 ఆం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 హైదరాబాదు రిలే; 6-00 ఆం. వా; 6-05 వాద్య బృందం; 6-15 ప్రాం. వా; 6-25 ముఖ్య ప్రకటనలు; 6-30 పంట సీమలు; 7-00 తె. వా; 7-15 జయభేరి రూపకం; 7-30 హైదరాబాదు రిలే; 9-00 ఆం. వా; 9-15 వార్తలు; 9-20 విరామ సంగీతం; 9-30 10-00 వయొలిన్; 10-30 ఆం. వా; 10-35 జనగణమన - ప్రసార సమాప్తి.

## హైదరాబాద్ - (ఎ)

403.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-10 భక్తిరంజని; 6-40 ఆం. వా; 6-45 సూక్తిముక్తావళి; 6-50 బజారు ధరలు; 7-00 తె. వా; 7-15 ఎం.రిలే; 7-40 విరామ సంగీతం; 7-45 సంగీతశిక్షణ; 8-00 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 బయాలజీ; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 మాధ్యమిక పాఠశాలలకు; 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికులకు; 1-00 వి. రిలే; 1-30 ఆం. వా; 1-40 చిత్రసమీక్ష; 1-50 తె. వా; 2-00 వాతావరణ సూచన; 2-10 ఉ. వా; 2-20 ప్రాదేశిక సంగీతం; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం; 5-50 వర్తమానం; 6-00 ఆం. వా; 6-05 ప్రాం. వా - ఉర్దూ; (హైదరాబాద్ - కడపలు మాత్రమే) 6-15 ప్రాం. వా; 6-25 ముఖ్య ప్రకటనలు; 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి; 7-00 తె. వా; 7-15 రూపకం; 7-30 వేణువు; 9-00 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 వి. రిలే; 10-00 వేణువు, 10-30 ఆం. వా; 10-35 హిం. వా; 10-40 వాతావరణ సూచన - జనగణమన - ప్రసార సమాప్తి.

## హైదరాబాద్ - (బి)

## కడప

333.3 మీ. (900 కిలో సై.)

సాయంత్రం 5-30 నుండి రా॥ 10-40 వరకు శనివారములు మాత్రము

## విశాఖపట్నం

322.5 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు

## తిరుపతి

39.42 మీ. (3955 కిలో సై.)
[హైదరాబాద్ మాత్రమే]

ఉదయం: 6-20 హై. ఎ. వలె; 7-45 సమాప్తి.

62.00 మీ (4800 కిలోసై)

8-00 హై. ఎ. వలె; 8-20 మారెల్ల నరసింహమూర్తి; 9-00 ప్రసార సమాప్తి.
[హైదరాబాద్ మాత్రమే]

11.45 హై. ఎ. వలె; 12.05 సమాప్తి; మధ్యాహ్నం: 12.30 హై. ఎ. వలె; 2-10 వాద్యసంగీతం; 2-20 హై. ఎ. వలె; 2-30 ప్రసార సమాప్తి.

62.50 మీ. (4800 కిలో సై.)

సాయంత్రం: 6-30 హై. ఎ. వలె; 7-00 తె. వా; 7-15 హై. ఎ. వలె; 9-15 వార్తలు; 9-20 విరామ సంగీతం; 9-30 హై. ఎ. వలె; 10-00 మారెల్ల నరసింహమూర్తి; 10-30 హై. ఎ. వలె; 10-40 వాతావరణ సూచన - జనగణమన - ప్రసార సమాప్తి.

## మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6-00 వందేమాతరం, సంగీతం; 7-00 తె. వా; (193.5 మీటర్ల పై గూడా) 7-15 సంగీత పంజరి; 7-30 నాదస్వరం; 8-00 ఆం. వా; 8-15 సమాప్తి.

మధ్యాహ్నము: 11-55 ప్రాంతీయ తెలుగు రిలే; 1-00 పాశ్చాత్య సంగీతం; 1-30 ఆం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 వీణ; 2-30 ప్రసార సమాప్తి.

(3-30 నుండి 6-40 వరకు 60.93 మీ. పైగూడ)

సాయంత్రం: 3-30 పాశ్చాత్య సంగీతం; 6-00 ఆం. వా; 6-05 ప్రాంతీయ తెలుగు రిలే; 6-20 స్థానిక ప్రకటనలు - వాణిజ్య వార్తలు. కార్యక్రమ వివరణ; 6-40 విరామ సంగీతం; 6-45 నాదస్వరం; 7-00 తె. వా; 7-15 జయభేరి రూపకం; 7-30 పిల్లల విద్యాలయము; 8-00 ఆంగ్లం; 8-10 విరామ సంగీతం; 8-15 మధురగీతం; 8-30 టుల్లిశై; 8-45 వాద్య సంగీతం; 9-00 ఆం. వా; 9-15 వార్తలు; 9-20 విరామ సంగీతం; 9-30 పాశ్చాత్య సంగీతం; 10-30 ఆం. వా, 10-35 వాతావరణ సూచన - జనగణమన - ప్రసార సమాప్తి.

---

విశాఖ రేడియోను నిర్వహించేటందుకు ఒక కార్పొరేషన్ యేర్పాటు చేస్తున్నారు.

# బందరు, ఏలూరు, పట్టణాల్లో 'బంద్' సన్నాహాలు

ఏలూరు, అక్టోబరు 4

అక్టోబరు మొదటి వారంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగులు, కార్మికసంఘాల సంయుక్తంగా తీసుకొన్న అందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయుటకు పశ్చిమ గోదావరిజిల్లా ఉద్యోగుల, కార్మిక సంఘాల సభ్యుల ఆదివారం ఎన్. జి. వో. హోమ్‌లో సమావేశమై నిర్ణయం జేసింది.

ఈ సభకు జిల్లా ఎన్. జి. వో. సంఘాధ్యక్షులు శ్రీ కె. బాబూరావు అధ్యక్షత వహించగా ఉద్యోగుల, ఉపాధ్యాయుల, వివిధ కార్మికసంఘాలకు చెందిన 33 గ్రూపు ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ ఆందోళన కార్యక్రమంపై రాష్ట్ర స్థాయిలో జరిగిన సభ్యు నిర్ణయించిన అంశాలను దృష్టిలో పెట్టుకొని పలువురు సమావేశంలో ప్రసంగించారు.

అక్టోబరు 7 తేదీన జిల్లా అంతటా ముఖ్యంగా ఏలూరు పట్టణంలో ప్రజాస్వామ్యమైన ఊరేగింపు, బహిరంగసభ జరుపు ఉద్యోగుల, కార్మికుల కోర్కెలను సాధించుటకై ప్రజల సహకారాన్ని కోరవలెనని ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావలానికై నిర్ణయించారు.

సమావేశంలో ఈ సమన్వయసంఘానికి శ్రీ మారెళ్ళ నరసింహారావు (గ్రేడ్ యూనియన్ కాంగ్రెస్), శ్రీ యం రాజగోపాలరావు (ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్) లను కన్వీనర్‌లుగా ఎన్నుకొన్నారు. సమన్వయకమిటీ సభ్యులుగా శ్రీ ఎ. వి. సుబ్బారావు (ఎ.పి.టి.యు సి.), శ్రీ పూడి అప్పల స్వామి (ఎ.పి.టి యు సి) శ్రీ కె. బాబూరాజు, శ్రీ వసంతరాజు (ఎన్. జి. వో సంఘం) శ్రీ మాదాసు కొండయ్య (ఆర్. టి. సి వోర్కర్స్ యూనియన్) శ్రీ కొండ్రు సుబ్బారావు (వ్యవసాయ కార్మిక సంఘం) శ్రీ ఎన్. రామశేష్మ (జిల్లా చిత్రపట గిల్డు) శ్రీ వి.గంగారావు (మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్) శ్రీ షేక్ పరీద్ (ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్) శ్రీ కె. అప్పారావు (నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం) ఎన్నిక జేశారు. మిగతా కొన్ని సంస్థలనుండి సభ్యులను కో-ఆప్టు జేయుటకు నిర్ణయించారు. సమావేశంలో ఈ కార్యక్రమ నిర్వహణకై వివిధ సంఘాలవారు రు. 135 లు విరాళాలు ఇచ్చారు.

పట్టణంలో కి మంది ప్రొవిజనల్ సెకండరీ గ్రేడ్ టీచర్లు తమ కోర్కెల సాధనకై జరుపుకున్న నిరాహారదీక్షకు సానుభూతిని తెలుపుతూ, వారి హక్కులను సంరక్షిస్తూ వారిని వెంటనే ఉద్యోగాల్లో నియమించవలసినదిగా మున్సిపల్ అధికారులను కోరుతూ తీర్మానించారు.

ఏలూరు ఆర్. టి. సి. డిపో కార్మికులు, ఉద్యోగులు తమ కోర్కెల సాధనకై జరుపుకున్న నిరాహారదీక్షకు సానుభూతిని తెలుపుతూ, వారి హక్కులను సంరక్షిస్తూ వెంటనే అధికారులు వారి కోర్కెలను తీర్చుటకు పూనుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించారు. (వి. వి)

## బందరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల కార్మిక సంఘాల సంయుక్తంగా యిటీవల తీసుకొన్న నిర్ణయాన్ని జయప్రదం చేయుటకు నిన్న బందరులోని ప్రభుత్వోద్యోగుల కార్మిక సంఘాల ప్రతినిధులు నిర్ణయించి ఒక సమన్వయ కమిటీని ఎన్నుకొన్నారు.

2 వ తేదీన బందరులో జరుపు కృష్ణా జిల్లా యన్. జి. ఓ ల సంఘ కార్యాలయంలో ఆంధ్రా సెంట్రిఫిక్ కంపెనీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ జి. బి. వి. సుబ్బారావుగారి అధ్యక్షతన పట్టణంలోని ప్రభుత్వోద్యోగుల, కార్మిక సంఘాల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సభకు హాజరైన యోగ్యతగల ప్రభుత్వోద్యోగుల కార్మిక సంఘాల సమన్వయ కమిటీ కన్వీనరు శ్రీ వి. వి సోమయాజులు ఏర్పాటు చేశారు. బందరు పట్టణంలోని వివిధ కార్మిక సంఘాలు, మధ్యతరగతి ఉద్యోగుల సంఘాలు 25 పైగా ఈసభకో పాల్గొన్నాయి.

పోస్టు ఆండ్ టెలిగ్రాఫ్, లైఫ్ యిన్సూరెన్సు, బ్యాంకు, యస్. జి. టి. వోలు, ఆంధ్రా సెంట్రిఫిక్, టెల్లా టెక్స్టైల్, సిసి, మునిసిపల్, మెడికల్, మునిసిపల్ హెల్త్ ఎంప్లాయీస్, ఆర్. టి. సి. మొదలైన యూనియన్ల ప్రతినిధులు యీ సమావేశంలో పున్నారు.

అధ్యక్షులు శ్రీ జి. బి. వి. సుబ్బారావు కార్మిక సంఘాల సమైక్య కార్యాచరణ బలమైనదనీ, సమాజహితం మాత్రమే ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అనగద్రొక్కగలదనీ, ప్రభుత్వం చేసిన దమనకాండ సహితం పుర్వోగులను కార్మికులను పుష్కలమైన సమయంలో పెట్టుబడి దారులకు మాత్రమే వినియోగ పడుతున్నాయనీ, సంఘాల్లోచేరి సంఘటితమైన పుర్వోగులు కార్మికులు మాత్రమేగాక యే సంఘంలోనూ చేరకుండా ప్రభుత్వ విధానాలవల్ల కృంగిపోతున్న ఆశేష ప్రజానీకాన్నికూడా ఈసమ్మేళనంలోకి సంఘటిత పర్చాలని విజ్ఞప్తిచేస్తూ యీ మధ్య హైదరాబాదులో వివిధ కార్మిక సంస్థల పుర్వోగుల సమన్వయ కమిటీ రూపొందించిన 20 సూత్రాలతో కూడిన కోర్కెలను వివరించారు.

తర్వాత శ్రీ కుంచేటి సుబ్బారావు మాట్లాడారు.

హైదరాబాదులో జరిగిన ఆంధ్రప్రదేశ్ పుర్వోగుల, కార్మికుల ఘనత ప్రతినిధుల సమావేశం నిర్ణయాలను బలపరుస్తూ బందరులో నిరసనగా ప్రదర్శన సందర్భంగా 6-10-66 తేదీన పెద్ద నిరసన ప్రదర్శన యేర్పాటు చేయవలసినదిగా, ఆ సాయంత్రం బహిరంగసభ జరపాలని, కోర్కెల పత్రాన్ని వివిధగా ప్రచారం చెయ్యాలని, అప్పటికీ ప్రభుత్వం కోర్కెలను ఆమోదించకపోతే, అక్టోబరు చివరివారంలో ఒకరోజు సార్వత్రిక సమ్మెకు అందరూ సిద్ధంగా వుండాలని తీర్మానించబడింది.

శ్రీ జి.వి సుబ్బారావుగారి అధ్యక్షులుగా శ్రీ వి. వి. యస్. సోమయాజులు కన్వీనరుగా 25 మంది పుర్వోగుల, కార్మిక సంఘాల ప్రతినిధులతో సమన్వయ కమిటీ ఎన్నుకోబడింది.

ఈ కమిటీ పోస్టుల్వోగుల, కార్మికసంఘాల నాయకులు శ్రీరాము కృష్ణా వెంకటరామయ్య, శ్రీ యన్. లక్ష్మీనారాయణ, శ్రీ టి. శాస్త్రి, సుందేటి సుబ్బారావు, శ్రీ మోదు మూడి శ్రీ హరిరావు, శ్రీ చింతా ఏడుకొండలు, శ్రీ రామస్వామి, శ్రీ వి. వి. వి. నాగేశ్వరరావు మొదలైన వారు వున్నారు. (వి. వి.)

## బ్రిటిష్ గని నిపుణుని చే సింగరేణి బొగ్గు గనుల సందర్శన

కొత్తగూడెం, అక్టోబరు 3

సింగరేణి బొగ్గు గనుల ఆధునికీకరణను త్వరిత మొనరించడంలో సహాయపడ్డానికి గనుల పై కప్పు నిర్మాణంలో బ్రిటిష్ నిపుణుడు చెర్సన్ ఎల్కిన్స్ యిక్కడికి వచ్చారు.

కొలంబో పథక సాంకేతిక సహాయ కార్యక్రమం క్రింద ఆయన భారతదేశంలో మూడునెలలు వుంటారు. సుమారు 8 వారాలు సింగరేణిలో గడిపి, తర్వాత బీహారులోని ధన్‌బాద్ వెళతారు.

ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో సింగరేణి, ధనబాద్‌లలో సలహాలు యిచ్చిన తర్వాత, ధనబాద్‌లోని కేంద్ర గనుల భద్రతకు పరిశోధక సంస్థను సందర్శించి, అక్కడి అధికార్లతో ఆధునిక సాంకేతిక పద్ధతులపై సంప్రతింపులు జరుపుతానని ఆయన ప్రతినిధి పిలేరసుల ఇందుర్వ్యాలో తెలియజేశారు. (వి. వి.)

---

ఆయనా బున్నాయనే నేరానికి రొడీషియాలో నల్లజాతి ఆఫ్రికన్ జాతీయులకు తలా 18 మాసాలు జైలుశిక్ష విధించారు.

## బల్గేరియా వార్తలు

# వ్యవసాయ శాస్త్ర విజ్ఞాన గ్రంథాలు

అనేక మంది రచించిన దాదాపు 400 వ్యవసాయశాస్త్ర విజ్ఞాన గ్రంథాలను, గత 17 సంవత్సరాల కాలంలో బల్గేరియాలో జెమిడ్జిక్ అనే ప్రచురణ సంస్థ దాదాపు 3,5000,000 ప్రతులను అమ్మివేసింది. వ్యవసాయశాస్త్ర విజ్ఞాన విశేషాలను, సాంకేతిక సమాచారమును సేకరించి అందచేసే ఒక కేంద్రాన్ని "అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్"లో అయిదు సంవత్సరాల నాడు ఏర్పాటు చేశారు. విదేశాలలో వ్యవసాయ శాస్త్రరంగంలో జరిగే అభివృద్ధిని, పరిశోధన ఫలితాలనూ సేకరించి యీ కేంద్రం - వ్యవసాయ సహకారి' అనే బులెటిన్ ద్వారా ప్రచురిస్తుంది. ఈ బులెటిన్ అయిదు సంచికలు వెలువడ్డాయి. బల్గేరియాలో జరిగిన వ్యవసాయ శాస్త్ర పురోగతిని గురించికూడా యీ కేంద్రం సమాచారం అందజేస్తుంది. వివిధ దేశాలనుండి అనేక సంస్థలు, వ్యక్తులు అడిగినదే తడవుగా యీసమాచారం అందజేయ బడుతుంది. ప్రతిసంవత్సరం దాదాపు 3000 వ్యాసాలు ఈ విధంగా అమ్మబడిందని సంపాదకులు తెలుపుతున్నారు.

అయా ప్రత్యేక శాఖలలో జరిగిన పరిశోధన లనుగుర్చించి సాంవత్సరిక సమీక్షలను 25 పరిశ్రమ ప్రచురింపబడుతున్నాయి. బల్గేరియాను వ్యవసాయశాస్త్ర వేత్తలు ప్రచురించిన దాదాపు 1300 పుస్తకాలనుండి పత్రికలనుండి సారాంశములను క్రోడీకరించి ఒక పరిశోధన బులెటినుగూడా తయారు చేయబడింది. విదేశాలలోని దాదాపు 900 అధ్యాపకులకూనీ, పరిశోధనసంస్థలకు గాని 'అంతర్జాతీయ గ్రంథమార్పిడి' పద్ధతిని ఈ బులెటిన్ సరఫరా చేయబడుతున్నది.

## గృహనిర్మాణానికి ప్రభుత్వ సహకారం

ప్రభుత్వం తనంతట తానుగా గృహనిర్మాణాన్ని పూనుకోవడమే గాకుండా, సహకార సంస్థలు, అలాగే వ్యక్తులు ఇందు కలుగజేసుకునేటానికి బల్గేరియా ప్రభుత్వం పూర్తి సహకారమిస్తున్నది. ఈ విధంగా కట్టిన యిండ్లు అమ్మ వ్యక్తులకే చెందుతాయి. ఈవిధంగా సహకార సంస్థలు, వ్యక్తులు నిర్మించే గృహాలకుగాను అవసరమయిన స్థలాన్ని ప్రభుత్వం సమంజసం చేయడమేగాక, అప్పులు మంజూరు చేయడమేగాక, అప్పు చేస్తున్నవారకు ఆ మొత్తానికి యజమానులు కలుగవలసిన అప్పును కలుపవలసిన లేకుండా చేసింది. ప్రభుత్వం, గృహనిర్మాణానికిగాను తయారు చేసే డిజైనులను యజమానులు చెల్లించవలసిన ఫీజునుకూడా తగ్గించింది ప్రభుత్వం.

ప్రభుత్వంనుండి ఇళ్లు కట్టుకొనడానికి అప్పు సంపాదించుకోవాలంటే ఎవరైనా చేయవలసిందేమంటే, బల్గేరియన్ ఇన్సూరెన్సు కంపెనీలో కావలసిన అప్పుకాలం దాదాపు మూడవవంతు మేరకప్పును గృహనిర్మాణ పొదుపు ఎకౌంటులో జమచేయాలి. ఏ ఒక్కరికీ 4000 లీవాకంటే ఎక్కువ అప్పు యివ్వబడదు. ఈ అప్పు రెండువాయిదాలు వడ్డీతో, 25 సంవత్సరాల మేర నెలవారీ వాయిదాలలో చెల్లు చేయవచ్చును

జిల్లా కేంద్రాలలోను మునిసిపాల్టీలలోను సహకార గృహ నిర్మాణసంస్థలు అలాగే వ్యక్తిగతంగా యిండ్లకట్టుకునేవారికి ప్రత్యేక సంస్థలు ఏర్పాటుచేయబడ్డాయి, ఈ సంస్థలు ఎప్పుడు రావలసిన డబ్బును సేకరిస్తాయి. రాష్ట్రీయగృహయజమానులు తమ రక్షణ కలగజేస్తాయి.

## వైద్యరంగంలో 93,000 మంది

వైద్య రంగంలో సుమారు 93,000 మంది పని చేస్తున్నారు. అందులో 13,000 మంది వైద్యులున్నారు, 8,000 మంది దంతవైద్య నిపుణులు, 5,000 మంది మంత్రసానులు, 13,000 మంది శిక్షణ పొందిన నర్సులు.

అమెరికాలో ప్రతి 700 మందికి ఒక డాక్టరు లభ్యం కాగా, బల్గేరియాలో దామాషాను 817 మందికే ఒక డాక్టరు లభ్యమవుతున్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఫలితాలు చేసిన సమాచారాన్నిబట్టి బల్గేరియాలోని డాక్టర్లలో నూటికి 70 మందినిపుణులు (స్పెషలిస్టు) అయితే అమెరికాలో నూటికి 53 మంది మాత్రమే జర్మనీలో నూరుమంది డాక్టర్లకు 40 మంది మాత్రమే నిపుణులు.

డాక్టర్లు, దంతవైద్య నిపుణులు, నర్సులు దేశమంతా తక్కువగా పంపిణీ చేయబడ్డారు. పల్లెటూళ్లలో ప్రభుత్వం నుండి ఇచ్చిన డాక్టర్లు ఎక్కువభాగం ఇవుడు పెద్ద పెద్ద పట్టణాలలోకి వెళ్ళకుండా చేయలేదు. ఆరోజులలో గ్రామవాసులు మైళ్ళ కొద్దీ వైద్యం కొరకు ప్రయాణం చేయవలసివచ్చేది. ఇప్పుడా యిబ్బందిలేదు. దాదాపు ప్రతి గ్రామంలోను ఒక డాక్టరు, నర్సుమొక్కు ఆసిస్టెంటు, ఒక మంత్రసానిగల ఆసుపత్రి ఏర్పాటు చేయబడింది.

## యువజనావళిలోని నిగ్రహశక్తి పెంచే ఉద్యమం

బల్గేరియాలో మద్యం చేపట్టుట అంత ఎక్కువగాలేదు. అందుచేత మద్య నిషేధం ఒక పెద్ద సమస్య కాదు. అతిగా మద్యం తాగేవారు దాదాపు అయితే యీ మద్య దాదాపు పురుషులందరు స్త్రీలలో ఎక్కువ మంది పొగత్రాగుట కలవాటుపడ్డారు. చివరకు నూనూగు మీసాలు రాని బాలురూ, యువకులూను రాని బాలికలు కూడా పొగ త్రాగడానికి అలవాటుపడ్డారు.

దేశంలోని ప్రముఖ నాయకులు, శాస్త్రవేత్తలు, తదితర ప్రముఖ వ్యక్తులు పొగ త్రాగుటను వ్యతిరేకంగా ఒక ఉద్యమాన్ని ప్రారంభించారు. పొగ త్రాగవద్దని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

దీని ఫలితంగానే అనారోగ్యం నుండి ఉత్తమ సాంప్రదాయాలతో, అభివృద్ధికరమైన భావాలతో పని చేస్తున్న 'నిగ్రహశక్తి ఉద్యమం (టెంపరెన్సు మూవ్‌మెంటు) ఇటీవలి ఈ ఉద్యమంలో ప్రధాన పాత్ర నిర్వహిస్తున్నది. గ్రామాల లోను, పట్టణాలలోనూ మాతృసంగా 'టెంపరెన్సు క్లబ్బు' లు స్థాపింపబడుతున్నాయి. ఇవి వరకే ఇలాంటి క్లబ్బులు 800 వరకూ పనిచేస్తున్నాయి. వీటిలో అధికభాగం నిగ్రహాలను ప్రచరిస్తున్నాయి సభలు సమావేశాలు ఏర్పాటుచేసి ప్రజలకు ఆరోగ్య విషయాలనుగురించి ముఖ్యంగా పొగత్రాగుట వలన కలిగే హానిగురించి ప్రచారం చేస్తున్నాయి. అలాగే పాఠశాలల్లోనూ పొగ త్రాగుటకు వ్యతిరేకంగా ప్రచారంచేస్తున్నాయి.

యువతీ యువకులు విరామ సమయాన్ని చెడు అలవాట్లుగానో, ఉల్లాసంకొరకు, విజ్ఞానం కొరకు వెచ్చించడానికి వీలుగా, నేడు బల్గేరియాలో అనేక యూత్ క్లబ్బులు ఏర్పాటుచేయబడుతున్నాయి. అనేక క్రీడా యంత్రం, వైజ్ఞానిక కేంద్రాలు నిర్వహింపబడుతున్నాయి.

## ఫ్లోవ్‌దివ్‌లో 22 వ అంతర్జాతీయ వస్తు ప్రదర్శన

ప్రపంచంలోని అన్నిఖండాలకు చెందిన దాదాపు నలభై దేశాలు ఫ్లోవ్‌దివ్‌లో జరగబోయే అంతర్జాతీయ వస్తు ప్రదర్శనకు తమ పాల్గొంటూనే వి తెలియజేస్తూనే. వీటిలో సోవియట్ యూనియను, జర్మను డెమోక్రటిక్ రిపబ్లిక్, ఆస్ట్రియా, జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్, ఇటలీ, ఫ్రాంసు, హాలెండు, అమెరికా, స్పెయిను, గ్రేట్ బ్రిటను, జపానులాంటి ఎంతో అభివృద్ధి చెందిన దేశాలు పాల్గొంటున్నాయి. వీటితో పాటు, బెల్జియం, గ్రీసు, టర్కీ, ఇండోనేషియా, సోమాలియా మొదలగు దేశాలు ప్రదర్శనలో ఈ అంతర్జాతీయ ప్రదర్శనలో పాల్గొంటున్నాయిగూడా. బహిరంగ ప్రదేశంలోగాని, కప్పుపెట్టిన స్థలంగాని - మొత్తం మీద 145,000 చదరపుమీటర్ల విస్తీర్ణంగల ప్రదేశంలో యీ ప్రదర్శన యేర్పాటు చేయబడుతుంది. ప్రత్యేకించి బల్గేరియన్ ప్రదర్శన దాదులపగాను - 15 అంతర్జాతీయ వ్యాపార సంబంధం గల సంస్థలకు చెందిన కార్పొరేషన్‌లకు - 30,000 చదరపు మీటర్ల స్థలం కేటాయింపబడింది, ఇక ఈ ప్రదర్శనలో పాల్గొనే విదేశాలలో సోవియట్ దేశాలు - అత్యధిక విస్తీర్ణాన్ని వినియోగించుకుంటున్నాయి. పశ్చిమయూరపు దేశాలన్నింటి చోను జర్మను ఫెడరల్ రిపబ్లిక్ ఎక్కువ విస్తీర్ణంమేర అంటే 9,000 చదరపు మీటర్ల స్థలంలో తన ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నది దీనితర్వాత వరుసగా ఇటలీ, ఆస్ట్రియా ప్రాంసు బెల్జియం దేశాలు ఎక్కువ విస్తీర్ణాన్ని వినియోగించుకుంటాయి.

ఈసంవత్సరం జరగబోయే ప్రదర్శనలో బల్గేరియాలోని మొత్తం యంత్రపరికరాలు ఉత్పత్తిచేసే పరిశ్రమలు యూనిస్ట్ ప్రదర్శించబడతాయి బ్యాక్‌వార్డ్ వ్యాపారసంబంధాలు గల సంస్థలకు రకరకా కార్పొరేషన్‌లకు - 30,000 చదరపు మీటర్ల స్థలం కేటాయింపబడింది, ఇక ఈ ప్రదర్శనలో పాల్గొనే విదేశాలలో సోవియట్ దేశాలు - అత్యధిక విస్తీర్ణాన్ని వినియోగించుకుంటున్నాయి. పశ్చిమయూరపు దేశాలన్నింటి చోను జర్మను ఫెడరల్ రిపబ్లిక్ ఎక్కువ విస్తీర్ణంమేర అంటే 9,000 చదరపు మీటర్ల స్థలంలో తన ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నది దీనితర్వాత వరుసగా ఇటలీ, ఆస్ట్రియా ప్రాంసు బెల్జియం దేశాలు ఎక్కువ విస్తీర్ణాన్ని వినియోగించుకుంటాయి.

"మెషిన్ ఎక్స్‌పోర్ట్స్ ట్రేడ్ ఎంటర్ ప్రైజ్" అనే సంస్థకు చెందిన ప్రదర్శన విభాగంలో - లేథులు, మిల్లింగు మెషీన్లు, ప్రెసులు, స్క్రూమేటిక్ హేమర్లు, లోహంను సరికే యంత్రాలు. కలప కోత యంత్రాలూ ఆహార పరిశ్రమలో వినియోగించే యంత్రసామగ్రి, జవుళి, గృహనిర్మాణ పరిశ్రమలకు సంబంధించిన యంత్రసామగ్రి వగైరా ప్రదర్శించ బడతాయి. విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు సంబంధించిన మూడు కార్పొరేషన్లు ఏర్పాటుచేసే ప్రదర్శనలో ఎలక్ట్రిక్ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు హై-అండ్-లో వోల్టేజి ఎక్విప్‌మెంటు ఇన్సులేటర్లు, గృహోపయోగ పరికరాలు, యింకా అనేక విద్యుచ్ఛక్తి పరికరాలు ప్రదర్శించబడతాయి. ఈ వస్తువులు, యంత్రాలూ, ఎలక్ట్రో ఇంపుల్స్ ఎంటర్ ప్రైజ్ అనే సంస్థ ద్వారా ఇతర దేశాలకు రవాణా చేయబడుతున్నాయి.

---

## గమనిక

విశాలాంధ్ర 24-9-66 (రాయలసీమ సంచిక)లో "భోజన పదార్థాల రేట్లు తగ్గించాలని విద్యార్థుల డిమాండ్" అన్న వార్తలో చెప్పబడిన ఊరేగింపు తమ హోటల్ముందు జరగలేదని కర్నూలులో చెందిన అమర్ జ్యోతి హోటల్ యజమాని శ్రీ వి. సత్యనారాయణ వ్రాస్తున్నారు. పం॥

## విదేశాలలో పేరు గడించిన బల్గేరియా యంత్రాలు

పేలకొలది వైజ్ఞానిక నిపుణులు అనేకానేక క్రొత్తరకపు యంత్రాలను కనిపెట్టుట మూలంగా బల్గేరియాలో టెక్నాలజీ అభివృద్ధి హతంగా పురోగమిస్తూన్నది. వీరి ప్రయోగ ఫలితాలు పారిశ్రామికంగా ఎంతగానో అభివృద్ధి చెందిన పశ్చిమ జర్మనీ, బ్రిటను, స్విట్జరు, అమెరికా, ఇటలీ మొదలగు పశ్చిమ దేశాలలోకూడా వినియోగపడుచుంటున్నారు.

ఉదాహరణకు బల్గేరియాలో కనిపెట్టబడిన తొమ్మిది నమూనాలను జర్మను ఫెడరల్ రిపబ్లిక్‌లో పేటెంట్లు లభించాయి. పెరిపోను అనే రేటులో (మొదలే కాంటూర్స్ అప్పీడేషను మూలంగా) వుద్దే రణగొనధ్వని తగ్గించుట కనువైన నూతన పరికరాన్ని బెలోపిబోవ్ అనే యింజనీరు కనిపెట్టగా దానిని తయారు చేసుకొని తమ పరిశ్రమలో వినియోగించుకొనవానికి జర్మనీవారు లైసెన్సు పొందారు. ఎంతో విలువగల లోహాలను బయటు తీసే పనిముట్టులో వెండి పొర ఒకటి అమర్చి రణగొణ ధ్వని తగ్గించవచ్చునని ఇంజనీరు బెలోపిబోవ్ సూచించారు.

అమెరికాలోకూడా యీ యింజనీరు కనిపెట్టినదానికి పేటెంటు లభించినది. ప్రపంచమంతటా పేటెంటు పొందిన అనేకానేక బల్గేరియా క్రొత్త నమూనాలకు అమెరికా దేశంలోకూడా గిరాకీ ఆర్డరు కలుగుచున్నది. వీటిలో పొగాకు ఆకులను బేలులోకి అమర్చడానికిగాను ఒక యంత్రాన్ని రొన్సేవ్ అనే యింజనీరు కనిపెట్టారు. ఈ యంత్రం చాలా చిన్నది బరువు తక్కువ కూడా ఇందులో కానంతటచే బయటకు రూపుగల నులుపు వున్నది. అలాగే బేలు నిండిన తర్వాత మరొక బేలు పెట్టెను ఆటోమేటిక్‌గా నెట్టేవని నులుపుగా జరిగిపోతుంది. ఇంతవరకు పెట్టెలోకి పొగాకును దట్టించేవని చేతులతోనే చేస్తూవుండేవారు. కాని ఈ యంత్రపుణ్యమా అంటూ ఈ పని తొందరగా ఆటోమేటిక్‌గా అయిపోతుంది.

బ్రిటనులోకూడా దాదాపు ఒక డజను బల్గేరియా క్రొత్త నమూనాలకు పేటెంట్లు లభించాయి. సముద్రపుటలల మూలంగా ఓడరేవు దెబ్బతినకుండా నిర్మించే కట్టడాన్ని సురక్షితంగా, పరిలంగా వుంచే ఒక క్రొత్త పద్ధతి ఈ సమూనాలలో ముఖ్యమైనదని చెప్పవచ్చు. ఇంజనీరు సీతోవ్ కనిపెట్టిన "ఆటోమేటిక్ ప్లాట్ బెలోపోను" బ్రిటను, స్విడను దేశాలలో పేటెంట్లు పొందింది. ఈ క్రొత్తరకపు బెలోపోను తేలికగా అంటే సులువుగా వినియోగించుకోవచ్చు. ఇది బాగా పనిచేస్తుందికూడా. ఫ్రాంసులో బల్గేరియాకు చెందిన దాదాపు 40 క్రొత్త నమూనాలు పేటెంట్లు లభించాయి.

ఆస్ట్రేలియా, హాలెండు, గ్రీసు, స్పెయిన్, కెనడా, ఆస్ట్రేలియా, ఇండియా, జపాను తదితర దేశాలలోకూడా బల్గేరియాలో కనిపెట్టబడుతున్నవి తన యంత్ర సామగ్రి. అలాగే శాస్త్ర వైజ్ఞానిక రంగాలలో జరిగిన పురోగతి పేరు తెచ్చుకుంటున్నాయి.

---

బయటుంచి. ప్రత్యేకించి బల్గేరియను ప్రదర్శన దాదులపగాను - 15 అంతర్జాతీయ వ్యాపార సంబంధం గల సంస్థలకు రకరకా కార్పొరేషన్‌లకు - 30,000 చదరపు మీటర్ల స్థలం కేటాయింపబడింది, ఇక ఈ ప్రదర్శనలో పాల్గొనే విదేశాలలో సోవియట్ దేశాలు - అత్యధిక విస్తీర్ణాన్ని వినియోగించుకుంటున్నాయి. పశ్చిమయూరపు దేశాలన్నింటి చోను జర్మను ఫెడరల్ రిపబ్లిక్ ఎక్కువ విస్తీర్ణంమేర అంటే 9,000 చదరపు మీటర్ల స్థలంలో తన ప్రదర్

# ఇండస్ట్రియల్ సర్టిఫికెట్‌లకు ప్రభుత్వ పరీక్షలు

సత్తెనపల్లి, అక్టోబరు 1

ఆంధ్రప్రదేశ్ ఆర్ట్స్, క్రాఫ్ట్స్ టీచర్స్ అసోసియేషన్ కన్వీనర్ శ్రీ జి. పి. మస్తానయ్య యిలా వ్రాస్తున్నారు:

నేను నృత్తులకు తగిన ప్రాధాన్యతలభించేందుకు, ఎక్కువమందికి శిక్షణనిచ్చి ప్రజల ఆర్థికాభివృద్ధికి తోడ్పడేందుకు నేడు విరివిగా ఇండస్ట్రియల్ స్కూళ్ళు స్థాపించబడుతున్నాయి, ఈ పాఠశాలల్లో నీటింగు, టైలరింగు, అగ్రికల్చరు. డ్రాయింగు మున్నగు పలుకళాప్రదర్శనములు ఏర్పాటుచేయడంతో కొంతమంది యిందు శిక్షణపొందే వారికి హాస్టలు వసతులు ఏర్పాటు చేయబడి ఉచిత భోజన వసతులు కల్పించడం జరుగుతుందని ప్రకటనలు వస్తున్నాయి. అయితే ఈ సంస్థలు నడిచేందుకు ప్రభుత్వంవారు పూర్తిగ్రాంటు గాకుండా కొంతమొత్తం యివ్వడం జరుగుతుందని చెప్తున్నారు. అయినా యీ సంస్థలు అధికమౌతున్నాయి. వీరంతా నిజంగాదేశాభివృద్ధిని కాంక్షించి, ప్రజలదుస్థితినిబాగుచేయాలనే ఈ పాఠశాలలు ప్రారంభిస్తున్నారా? తలంచిన రీతిలో సక్రమంగా ప్రభుత్వ ధనం సద్వినియోగమైతుందా? వృత్తి లభివృద్ధి చెందుచున్నాయా, అనేది ముఖ్యం.

కొన్ని స్కూళ్లను పరిశీలిస్తే తగిన శిక్షణ యిచ్చేందుకు అవసరమైన పరికరాలు లేవు. పైట పెద్దబోర్డులు మాత్రం కనబడుతుంటాయి. ఉచిత భోజన వసతులని ప్రకటించిన కొందరు తీరా పాఠశాలల్లో చేర్చుకొని విరాళాల పేర నెలకు కొంతవెచ్చిస్తేనే హాస్టలు వసతి యిస్తామంటారు, హాస్టల్లో భోజన వసతి సరిగా పుండదని వేరే చెప్పక్కరలేదు. విద్యార్థులకు చాలినంత స్థలములు వసతులు వుండవు. కొన్నిచోట్ల అర్హతలుగల్గ ఉపాధ్యాయులుండరు. ఉపాధ్యాయులకు నియమించిన స్కేలు విషయం పట్టించుకునే నాథుడులేడు. క్రమపద్ధతిలో శిక్షణ జరగదు. అకెలెన్సీలో చూసినంతగా అక్కడ విద్యార్థులు కనపడరు, వారు చెప్పే పీజులు చెల్లిస్తున్నా తీరా ధార్థి పోలోయే నాటికి యింకేదో డబ్బుకట్టాలని వలు అభ్యంతరాలు సృష్టిస్తారు. వారిని సరియైన లెక్కలుంటామాలేదో అనుమానం. గ్రాంటులు కొరకే లెక్కల తయారీజరుగుతుందే మోననిపిస్తుంది. కొందరు రెండు మూడుచోట్ల తనపేర, భార్య పేర, బంధువులపేర రికగ్నిషనులు సంపాదించి పాఠశాలలు నడుపుచున్నారు. వీనిని సరిగా నిర్వహిస్తే కొంత సొమ్ము ఖర్చు చేయక తప్పదు. అయితే కొందరు అక్రమ మార్గాలవలంబించి యిదొక వ్యాపారంగా సాగిస్తున్నారని, గ్రాంటుకోసం బోర్డులు తగిలిస్తున్నారని కనిపిస్తుంది.

ఈ పాఠశాలల్లో యిటువంటి బాధపున్న కొందరు యీ సర్టిఫికెట్ల కొరకు ఎగబ్రాకుతున్నారు. ఇందుకు ముఖ్య కారణం 5 వ తరగతివారికైన ఈ యిండస్ట్రియల్ స్కూళ్ళు యిండస్ట్రియల్ ట్రెయినింగ్ పొందినవారిని, ఉత్తీర్ణులైనవారిని యీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సర్టిఫికేటియిస్తే (ప్రధానోపాధ్యాయులు విద్యార్థి ప్యాసైనట్లు టెక్నికల్ డైరెక్టరుకు గారికి లిఖిత పంపుచూ వెంటనే ప్రావిజనల్ సర్టిఫికేటు యిస్తారు. తదుపరి టెనికల్ డైరెక్టరు ఆమోదం పొందిన సర్టిఫికేట్లు వస్తాయి) జి. ఓ. యమ్. యస్. నెం. 127 తేది 18-1-63 ప్రకారం పాఠశాలలో గ్రేడు III గ్రాడ్ ఉపాధ్యాయులుగా పనిచేసే అవకాశం కల్పించబడింది. యిందువల్ల యీ వ్యాపారం సాగుతుంది. పరికరాలులేని వారిశాలల్లో శిక్షణ పొందిన వారు ఉద్యోగాల కెగబ్రాకగాడు.

ప్రస్తుతం విద్యాస్థాయి పెంచాలని నిన్నటిన 7వ తరగతి విద్యార్థులకుకూడా పబ్లిక్ పరీక్షలు అమలు జరపాలని పట్టుబడుచున్న పన ప్రభుత్వం సామాన్యంగా చదువను వ్రాయను వచ్చి, 5 వ తరగతి సర్టిఫికేటుతో రెండేండ్ల ట్రయినింగ్ పొందినట్లు, ప్యాసైనట్లు ప్రధానోపాధ్యాయులసర్టిఫికేట్లుతో ఉపాధ్యాయవృత్తికి అర్హత కల్పించడంవల్ల ఒక వైపు ప్రభుత్వ ధనం దుబారా, యింకొకవైపు టెక్నికల్ విద్యాస్థాయిని తగ్గించడం జరుగుతుంది గాని, ఆశించిన ఫలితాలు చేకూరడంలేదు.

ప్రస్తుతం ఇండస్ట్రియల్ ట్రయినింగ్ పొందిన వారుకూడా ఉపాధ్యాయ వృత్తికి రావాలంటే ఏటా జరిగే ప్రభుత్వ టెక్నికల్ పరీక్షలకు హాజరై ఉత్తీర్ణులైన వారికే ఉపాధ్యాయ వృత్తికి, టి. టి. సి. శిక్షణ పొందేందుకు అవకాశం కల్పించడం అవసరం. యిందువల్ల సాంకేతిక విద్యాస్థాయి పెరుగుతుంది, ధనం దుబారా తగ్గుతుంది. యిందులు వెంటనే ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని మనవి.

---

## మర్రిగుంట వ్యవసాయ కార్మిక సంఘ సమావేశం

కావలి, అక్టోబరు 2

నెల్లూరుజిల్లా కావలి తాలూకా మర్రిగుంట వ్యవసాయ కార్మిక సంఘ సమావేశం సెప్టెంబరు 26 న గొర్రుముప్పు రంగిదాసు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు కల్లూరు చంద్రమౌళి, కార్యదర్శి షేఖాలం, కోటయ్య రంగారావు హరిజనులపై జరిగిన దాడిని వివరించి, వ్యవసాయ కార్మికులంతా ఐక్యంగా నిలబడి, పెత్తందార్ల దాడిని విమర్శించాలని, సంఘాలలో చేరి హక్కులు సాధించుకోవాలని, వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరాన్ని వివరించారు.

---

## శ్రీ ముఖులిమాయేకి గుంటూరు కిరాణా వర్తకసంఘ వినతి

గుంటూరు, అక్టోబరు 2

పార్లమెంటు సభ్యులు శ్రీ ముఖులిమాయే. ఇటీవల గుంటూరు వచ్చినప్పుడు సంధ్యాన్ని పురస్కరించుకుని గుంటూరు కిరాణా వర్తక సంఘం అను సమస్యలు తెలియజేస్తూ ఒక వినతిపత్రం సమర్పించారు.

# సమైక్య చర్యద్వారానే ప్రజావ్యతిరేక చర్యల్ని ఓడించడం సాధ్యం

## రాజమండ్రి సభలో శ్రీ ప్రభాకర చౌదరి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణలవివరణ

రాజమండ్రి, అక్టోబరు 4

సిద్ధాంత విభేదాలతో నిమిత్తంలేకుండా, సమైక్యంగా వ్యవహరించిననాడే కాంగ్రెసు ప్రభుత్వ ప్రజావ్యతిరేక చర్యలను ఎదిరించి ఓడించడం సంభవం కాగలదని తూర్పుగోదావరిజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ, శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి రాజమండ్రి సభలో వివరించారు.

రాజమండ్రి పట్టణ కమ్యూనిస్టు సమిత్తి ఆధ్వర్యాన గాంధీ జయంతి సందర్భంలో మొన్న సాయంత్రం కోటగుమ్మం దగ్గర శ్రీ ఎ. వి. రమణయ్య అధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

జిల్లా లేబర్ యూనియన్ ఆర్గనైజరు శ్రీ గద్దె సత్యనారాయణ స్వాగతం చెప్పుతూ ఈనాటి కాంగ్రెసు విధానాలకు కాంగ్రెసువాదే ఆసంతృప్తి చెందుతున్నారనీ, ప్రజలందరి ఆసంతృప్తికి ఒక స్వరూపాన్ని యిచ్చి, ప్రభుత్వానికి తెలియేలా ఆంధ్రప్రదేశ్ బంద్‌ని జయప్రదం చేయాలని అన్నారు.

అధ్యక్షులు శ్రీ రమణయ్య యిలా అన్నారు; "ఈ నాటి ప్రభుత్వం గాంధీజీ ఆశయాలకు ఎంతో దూరంగావుంది. ప్రజానీకం ఎదుర్కొనే ఆహార సమస్యను పరిష్కరించలేక, పోయింది. ఈ సమస్యపై రాజకీయ భేదాలు లేకుండా అందరూ సమైక్య కృషి చేయాలి, అందుకనే జనం, ఒక్కకాంగ్రెస్ మినహా, అన్ని రాష్ట్రాలలోను సమ్మెలలో అంపోళనలతో 'బంద్' కార్యక్రమాలను దిగుతున్నారు. ప్రజలే ఆ సమస్య పరిష్కారానికి పూనుకుంటున్నారు. సామాన్య ప్రజలకేకాక ప్రభుత్వోద్యోగులకు తిండి, బట్ట, విద్యలు చదువు అన్నీ సమస్యలుగా ఎదురౌతున్నాయి. వీటి పరిష్కార రానికి ఆంధ్రప్రదేశ్ బంద్‌కి అంతా సహకరించాలి."

### తిండికి, బట్టకి హామీలేదు.

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ యిలా అన్నారు:

కమ్యూనిస్టు పార్టీ గాంధీ జయంతిని జరపడ మేమిటని, సభను పెట్టడం ఏమిటని కొందరు అడగవచ్చు! బాపూజీ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కన్యాకుమారి నుండి, కాశ్మీరు వరకూ ప్రజలను ఏకం చేసి, స్వదేశ సైనికులను తయారు చేసి పోరాటం జరిపారు. ఆ పోరాటానికి జాతి ఐక్యం చేయడానికి ఏ మార్గాలు అవలంబించారో ఆ మార్గాలను ఈ నాడు ప్రతివారు నేర్చుకోవలసివుంది. ఆయన విధానాలలో ఏకీభవించలేం. కాని ఆయన పోరాట పద్ధతులను ప్రతివారు నేర్చుకోవలసిందే. భారతదేశ స్వాతంత్ర్యం వచ్చింది గాబట్టి, కాంగ్రెసును రద్దుచేయాలని ఆయనన్నారు. కాని పటేల్, నెహ్రూలు అలా చేయలేదు. స్వరాజ్యం వచ్చక సూరాజ్యం రావాలన్నారు. ఈ ఇరవైఏండ్ల అనంతరం కూడా తిండికీ గుడకి గ్యారంటీ లేదు. దేశంలో అన్ని రకాల ప్రజలు అసంతృప్తి లోనున్నారు. కాంగ్రెసు గురించి కొత్తగా ఎవరూ చెప్పనక్కర్లేదు. అవినీతి, లంచగొండితనం, బ్లాక్ మార్కెట్టులలో కుళ్ళిపోయి రాన్నుచు రోజూ వుంది. సంవత్సరాల తరబడి ప్రతి ఆహారమంత్రీ గ్యారంటీ ఇస్తూనే వున్నారు! క్రమంగా పంటలు పెరుగుతున్నాయి. పుల్లకుంటగ్గర కుక్కలతోపాటు మానవులు ఎంగిలి మెతుకులుతినే విషాద ఘటనలు ప్రతి పట్టణంలోనూ కనిపిస్తూనే వున్నాయి. నాగరికత అంటే ఒక్కలతో పుల్లాకుల మెతుకులు తినడమేనా? భారతజాతి కంతకీ వైదిక నాయకులుగా కాంగ్రెసు అధికారంలో వుంది. అది ఏమి చేయదలచుకున్న చేయగలదు.

కాని భూస్వాములు, గుత్తపెట్టుబడిదార్లు, బ్లాక్ మార్కెట్టీర్లు చెప్పుచేతల్లో వుంది. 75 మంది గుత్త పెట్టుబడిదార్లు దేశాన్ని పాలిస్తున్నారు. అందులో రాజమండ్రి పేనుమిలుకు చెందిన రోహిణి ఒకరు. ఆంధ్రప్రభుత్వమే అతనికి సెటుబడిపెట్టింది, అమెరికా వారి ఆహార పదార్థాలమీద ఆధారపడి వున్నాం. గోధుమలు క్రింద అమెరికాకు 23 వందల కోట్లు చెల్లించాం. దేశంలో 4 కోట్ల 80 లక్షల ఎకరాలు బంజరు భూమి సాగుకు లాయకిగావుంది. దేశంలో మనుషులు, భూమి, నీరు, పుష్కలంగావున్నా 20 ఏండ్లలో తిండికొరత తీరలేదు.

పెరిగిపోతున్న అమెరికా ప్రాబల్యాన్ని ప్రస్తావించి యిలా అన్నారు.

"మన ప్లాను ఎలా వుండాలో నిర్ణయించడానికి ప్రపంచ ద్యాంకి అర్థశాస్త్రవేత్తలు, ప్రభుత్వం అమెరికా వ్యతిరేకంగా ఏమీ చెప్పలేక పోతోంది. ఏయిత్నంలో అమెరికా ప్రజలను బుగ్గిపాలు చేస్తూంటే మన్నెటు మాట అనని కాంగ్రెసువారికి నిజాయితీ వుందా? రాబల ప్రణాళికాంతానికి కోటీ చెప్పబడు లక్షలపంచి నిరుద్యోగుల లౌతారట. ప్రణాళికలు పెరిగినకొద్దీ నిరుద్యోగం ఎక్కువవుతోంది. పాటిల్, మొరార్జీ దేశాయి, ఎల్లహ్మాన్యాం వగైరాలు దేశాన్ని అమెరికా అమ్మడానికిసిద్ధంగా వున్నారనేవిషయంమనం మరిచిపోరాదు. కోళ్ళాడి రూపాయలు ఖర్చుపెట్టి అమెరికా హౌంసేషన్ పేరుతో మన ఖర్చా విధానం ఎ పుంతలో నిర్ణయిస్తారానికి అమెరికా నిర్ణయంగావుంది. దేశగౌరవం కాపాడుటనే దాన్యత ప్రజలది.

ఈ స్థితిలో కమ్యూనిస్టుపార్టీలో చీలికలు రావడం చారిత్ర చురస్తుపక్షరం. శ్రీ అమృతారి మాటలలోనూ ఎన్నిచెప్పినా మా ఉద్యమం ముందుకు పోతుంది. 1942, 48, 55 లలో కొన్ని పొరపాట్లు చేశాం, పార్టీలో పిడివాదులు అలరించి, చరిత్రవదానికి అంగీకరించలేదు. చైనా దాడితోపిడి వారానికి, మాకుకొంతకాలంగా జరుగుతున్నచర్చల ఫలితంగా చీలిక ఏర్పడింది. వారిని జైళ్ళనుండి విడుదల చేయాలని, కోర్టులలో విచారణచేయాలని అందోళన చేశాం. వారు జైళ్ళలోవుండగా వివిధ సంస్థలను ఆక్రమించాలని ప్రచారంచేస్తున్నారు. కమ్యూనిస్టుపార్టీ చెనకాలంవున్న జనాన్ని సమ్మవరచడానికివాడుకుమన్నుల్ని కాంగ్రెసువాళ్లుఅంటున్నారు. ప్రజలను గందరగోళ పరచడానికి ప్రయత్నిస్తున్నారు, వారికన్న మేము ఏ పోరాటంలోనుతీసిపోలేదు. కాంగ్రెసుసమ్మతిరేకంగా మేము నడవని పోరాటం ఏముంది? మోహన కుమార మంగళంపార్టీతో చెప్పకుండా అడ్వెంచేట్ జనరల్ పదవిస్వీకరించాడు. దానికి పార్టీ ఆతనిని పార్టీలో నుండి తొలగించింది. ఆయనలాగే అంతకాంగ్రెసులో చేరతారని హనుమంతరావు అన్నాడు. కాని 1962 లో చైనాదాడి చేసినపుడు బెంగాలులో తమకు చెందిన ఎస్.టి. ఆచారి అనే దారిద్రుడని కాంగ్రెసులో చేరమని వారే సలహా ఇచ్చారు. వారి ఇంటి దగ్గరే నేవీ గ్రూపుకు హనుమంతరావు పార్టీకి సమావేశం జరిగిందని పత్రికలు వ్రాశాయి.

ఇందిరాగాంధీ హైదరాబాద్ వచ్చినప్పుడు ఆమె కిచ్చే స్వాగతాన్ని బహిష్కరించాలని కమ్యూనిస్టుపార్టీ తీర్మానించింది. కాని సుందరయ్య, నాగిరెడ్డి ఇందిరకు స్వాగతం యిచ్చారు. కాని పమ్మల్ని రివిజనిస్టులంటున్నారు. ఇందిరాగాంధి ఎన్నికైనపుడు సంబ్రమాపిపాద్ ప్రశంసించాడు. లాల్‌బహదూర్ శాస్త్రిని అభినందించారు. నంబూద్రిపాద్‌కి లాల్‌బహదూర్ శాస్త్రికి సంబంధమున్నాయని చెప్పవచ్చా? వారు నిందించిన దాంగే దేశంలో కాంగ్రెసుకి, ఇందిర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాపితంగా బంద్‌లను చేస్తున్నారు.

చైనా రష్యాల గొడవలు మా కనవసరమని హనుమంతరావు అన్నారు. కాని వారి పత్రికలో చైనావారి తీర్మానాలే ప్రముఖంగా ఎందుకు వేస్తున్నారు? ఈనాడు చైనాలోపోషణిలిజాన్ని శక్తికిందులుచేసి మావోజే పూజిస్తున్నారు. ఇయత్నాలు కమ్యూనిస్టుపార్టీలు చేస్తున్నాయి. ఏయత్నాలంకి రష్యా అన్న ఏవిధాలా సహాయం చేస్తాంకే, చైనావారు వీర విప్లవత్నం సోవియటులా వీరోచితంగా పోరాడుతుని అంటున్నారు. రష్యాని అమెరికా ఏజంటు అని తిడుతున్నారు. అమెరికాకి వ్యతిరేకంగా కలిసి పోరాడుదామంటోంది. రష్యా చైనా దేశస్థాయిలో వుండో ఆలోచించాలి. చైనా సనేమిరా అంటోంది. నానాటి బలపడే కమ్యూనిస్టుపార్టీని ప్రభుత్వం ప్రభుత్వశక్తులపంటోంది. మార్క్సిస్టుపార్టీవారుకాంగ్రెసుతో సహకారంగా కమ్యూనిస్టుపార్టీని తిట్టారంకే వారు నిజంగా ఐక్యతను కోరుతున్నారా అని ఆలోచించాలి, ఈనాడు అతివాదపార్టీలు ఐక్యమైతే తక్కిన వారిని సమైక్య పరచవచ్చు. కాంగ్రెసు ఎదిరించవచ్చు. ఓడించవచ్చు. కాబట్టి ప్రజలు అనైక్యతనుండి మందలిస్తూ, సమైక్య కృషితో కాంగ్రెసును గద్దెదింపడానికి కృషి చేయాలి."

అనంతరం కార్మికనాయకులు శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి యిలా అన్నారు:

"దేశంలో అందరూ అసితిసమరైతే దేశానికి స్వరాజ్యంరాదు. స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకోసం అహింసాత్రోయి అనేకమంది త్యాగంచేశారు. ఈ పరిపాలన పరిణామంగా ప్రజలను కంట్రోలుచేసి అసితిసమరులకి స్వేచ్ఛయిస్తున్నారు. దాపట్లను, ప్రోత్సాహాలను ప్రోత్సహిస్తున్నారు. ఇక వీరిని అసంగలమని అని అందరూ తిట్టుకుంటున్నారు. కాంగ్రెసును తిడుతున్నారు. క్రియ వచ్చేటప్పటికి వారికే ఓట్లు వేస్తున్నారు."

### భారత్ బంద్‌కి సిద్ధపడాలి

ఆరు మొదటిఇక్కడ జరిగిన బహిరంగసభలో శ్రీ మోహనం హనుమంతరావు చెప్పారనీ, దాని కనవైన పనుల పుంది. అవి రెండు మంచులు - రెండు ఆయుధాలు. ఒకటి నేషనల్ డెమొక్రటిక్ ఫ్రంట్. రెండు భారతబంద్. మామూలు మోరాదులో పని జరగదు. చెప్పిందే అర్థమవుతుంది చెప్పుకుంటే పిడుగు పీరనమూ పస్తుంది. మన చేత ప్రజలు పుష్పంలోనే తం పందు దాంకింది. ప్రజా పుష్పమాల సారమే తం సిద్ధాంతమని మార్క్సు చెప్పాడు. దీనిని శ్రామికవర్గ సిద్ధాంతమని మార్క్సుచెప్పాడు. ఈ సిద్ధాంతాన్ని మార్క్సుని హర్బార్టుబెట్టి కార్మికులు చెప్పలేరు, వారి అనుభవాలనుండి తెలుసుకున్న అనుభవాలనుండి గ్రహించాలి.

అలాగే నేషనల్ డెమొక్రటిక్ ఫ్రంటు, భారత్ బంద్‌లను ప్రజాపుష్పమాల నుండి చేస్తున్నాం. వాస్తవాన్ని మాటలుంతా సరియం వచ్చేటప్పటికి కాంగ్రెసుకి పడిపోతున్నాం. 1952 లో ఎన్నికలలో కాంగ్రెసు చిత్తుగా ఓడిపోయింది. మంత్రులందరు ఓడిపోయారు. ప్రజలు ఓడించారు. హనుమంతరావు నిరుత్సాహ పడనక్కరలేదు, "ఆమ్మో కాంగ్రెసుకి ప్రజలు ఓట్లిస్తున్నారని" భాధపడ నక్కర్లేదు. తనుందుని ఆయన మరచిపోయారు. ఈ మందు ఆయనా రుచి చూచిందే. 52వ సంవత్సరంలో కాంగ్రెసువారిని ఎలా ఓడించామా అని ఆయన తిరిగి ఆలోచిస్తే ఆయన నిరుత్సాహ పడనుకూడలేదు. కమ్యూనిస్టుపార్టీ బలంగా వున్న చోట కాంగ్రెసుకి పోటీ పెట్టాలని తీర్మానించాం. అనుహనంగావుండి కాంగ్రెసు నెగ్గుతుందనుకుంటే ప్రజాపార్టీని బలపరచాలనుకున్నాం. అసలు ఆనాడు ప్రంటులేదు.

వారు కలిసినా కలవకపోయినా కమ్యూనిస్టుపార్టీ పోటీ చేయనిచోట వారికి ఓటు వేశాము. కమ్యూనిస్టుపార్టీకి 43 సీట్లు, కాంగ్రెసుకు 40 సీట్లు, ప్రజాపార్టీకి 20 సీట్లు వచ్చాయి. కాంగ్రెసును ఓడించాం. అదే ఐక్య సంఘటన యెత్తుగడ.

### ప్రజా ఉద్యమాలను సడిపితే కాంగ్రెసును ఓడిస్తాం

1955 లో అనుసరించిన ఎత్తుగడ తప్పు, యునైటెడ్ ఫ్రంటుద్వారా కాంగ్రెసు దుష్ట పరిపాలనని ఎదిరించాలన్నది పోయి, ఒక్క దెబ్బకి మూడు పిట్టల్ని కొట్టాలని అన్నాం, మూడు పిటలూ ఏకమైపోయాయి. కొన పూపిరితోవున్న కాంగ్రెసుకు ప్రాణం పోసింది. 55 లో మేము చేసినతప్పును కమ్యూనిస్టుపార్టీ ఛాతలో ఒంటెత్తు దోకడ అంటారు. అందర్ని కలుపుకుని ఎదిరించాల్సిందిపోయి ఒక్కరమే ఎదిరించి ఓడించాలన్న ప్రయత్నమే కాంగ్రెసుకి ప్రాణంపోసి నెత్తికెక్కించుకున్న విధానాన్ని గుర్తుపెట్టుకొని ఈనాడు నేషనల్ డెమొక్రటిక్ ప్రంటుని బలపరచాలి. లంచగొండితనం - బ్రోకరేజి, కులతత్వాలు రెచ్చగొట్టడం, ఇవన్నీ కాంగ్రెస్ చేస్తోంది, వీటిని ఎదిరించాలి. అందులో రాజీలేదు, కాని కుటస్థ విదేశాంగ విధానం కీలక పరిక్రమల్ని పబ్లిక్ రంగంలో నిర్మించడం వగైరా మంచి పనులను బలపరచాలి. ద్వేషంతో మంచిని కూడా ఎదిరించరాదు. వాస్తవ పరిస్థితులు ఆదరణనుబట్టి దాని విధానాలను పరిశీలించాలి. ఇటీవల కాంగ్రెసు ఆ అభివృద్ధికర విధానాలను విడిచిపెడుతోందని కబుర్లాడుతోంది. ఎదుపుల వ్యాక్సీ విషయంలో అమెరికాకి భాగస్వామ్యం ఇచ్చింది. పాకిస్తాన్ మన మీద యుద్ధం చేసినపుడు దేశాన్ని రక్షించుకోవాలనుకున్నాం. కాని ప్రభుత్వం అమెరికాకు ఏతెంపైపోతే, అమెరికా బొమ్మలుగా నెహ్రూ, శాస్త్రి, ఇందిరలు మారిపోతే అలాటప్పుడు ప్రభుత్వాన్ని బలపరిచే ఎమర్జెన్సీలేదు. వారు ద్రోహులే కాబట్టి బలపరచం. దేశాన్ని అమ్మివేయకుండా అడ్డంకొట్టి అనివేయవచ్చు. దీనిని శ్రీ మోటూరి హనుమంతరావు గ్రహించడం అవసరం. ప్రజల ఉద్యమాలకు సరిగా నాయకత్వం వహించిన నాడే కాంగ్రెస్‌ను ఓడించగలం."

### ప్రభుత్వానికి వ్యతిరేకంగా మా కార్మికుల్ని పోరాడే కార్యక్రమంఏమిటి?

మరి కమ్యూనిస్టుపార్టీ చేస్తున్న బంద్‌లు ఉరేగింపులు, హరతాళాలు కాంగ్రెసుకి అనుకూలమేనా? ఇంతకన్నా బలమైన దెబ్బ విడిపోయినవారు ఎక్కడైనా కొట్టారా? 'కాంగ్రెసును ఓడించడానికి ఎవ్వరితో కలిసి పుంటారా' లేదా అని అనుకు హనుమంతరావు సభను వచ్చినవారు అనుకున్నారు. "ఇంక వీళ్ళేమి కలుస్తారు ఇంత తిట్టుతున్నాక" అనుకున్నారు తిరిగి వాళ్ళే, కాంగ్రెసును తిట్టుకున్నంతవరకూ బాగానే వుంది. కాని కమ్యూనిస్టుపార్టీని కూడా తిట్టడంలో జనం నిరుత్సాహంలో వెళ్ళారు. "జనం ఎందుకు కాంగ్రెసుతిట్టి కాంగ్రెసుకే ఓటు ఇస్తున్నారో హనుమంతరావుకు తెలిసిందా?" "వీళ్లలో వీళ్లు దెబ్బలాడుకొని కాంగ్రెసుని ఏమి ఓడిస్తారు" అని అంటున్నారు. దానిని మార్క్సిస్టుపార్టీవారు గ్రహించాలి.

సోవియట్ ఓట్సు సుబహరిస్తూ యిలా అన్నారు:

"చైనావారు రష్యాదాడుల కార్యాలయంముందు ఆందోళన చేస్తున్న రష్యా ఓటికి వచ్చుతోంది. వియత్నాంకు చైనావారు రష్యా సాయం అందారి. ఈనాడు రష్యా అవేశపడి తన రాయబారిని చైనా నుండి వెనక్కి పిలుస్తే వియత్నాంకు యిచ్చే సాయం దెబ్బతింటుందని చైనాచేసే అవమానాలను రష్యా భరిస్తోంది.

తనకు రెండో మాతృదేశం రష్యా అని వియత్నాం చెప్పింది, వారిచ్చిన నామూలికి తమ కృతజ్ఞత చూపింది. కాని చైనా రష్యాను రోజూ ద్రోహులని తిడుతూనే వుంది. చైనా సర్టిఫికెట్టు ఎవరికీ అవసరం లేదు. మార్క్సిస్టుపార్టీ వారెంత రెచ్చగొట్టినా, మేము కాంగ్రెసుకి వ్యతిరేకంగా ఐక్యపరచడానికి కృషిచేస్తాం పని, పోరాటాలను ముందుకు తీసుకుపోతాం పని విజ్ఞప్తిచేస్తున్నాను. ప్రజలలో చైతన్యం వుంది ఉద్యమాలు వున్నాయి. నాయకత్వం లేట్టు వుంది, దానిని తీర్చడానికి ప్రతిపక్షాల వారు ఏకమై బంద్‌ని జయప్రదంచేయాలి."

(వి.వి)

---

## మంగళగిరిలో 8 న బహిరంగసభ

మంగళగిరి, అక్టోబరు 1

చేనేతవారి దైన్య పరిస్థితుల సంబంధంగా మంగళగిరిలో ఈనెల 8 న మధ్యాహ్నం మూడు గంటలకు ఓపెనింపు జరుగుతుంది. ఆ సాయంకాలం ఆరు గంటలకు బహిరంగ సభ జరుగుతుంది. ఈ బహిరంగసభలో ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ నల్లపాటి రామ ప్రసాదరావు (యం, యల్. ఎ.), శాసనసభ ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ మీనుబల్లి శ్రీ కృష్ణ (ఎమ్. ఎల్. ఎ.) తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య, శ్రీ పట్టాభి సంఘటనాధికారులు పాల్గొంటారు. కాబట్టి ఈనెలింపులో మంగళగిరి చుట్టుప్రక్కలవున్న గ్రామాలలోని కమ్యూనిస్టుపార్టీ సమ్యులు, సానుభూతిపరులు, చేనేత ప్రజలు విరివిగా పాల్గొనాలని తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య కోరుతున్నారు.

# పొదిలి తాలూకాలో కరువుపనులతోపాటు చౌకధాన్యం డిపోలు

## తాశీల్దార్, ఆర్. డి. వో. ల వద్దకు వెళ్ళిన ప్రజా ప్రదర్శన డిమాండ్

పొదిలి, అక్టోబరు 4

నెల్లూరుజిల్లా పొదిలి తాశీల్దార్, కందుకూరు ఆర్.డి ఓల వద్దకు ఈ నెల 1 వ తేదీన వెళ్లిన ప్రజాప్రదర్శన, పొదిలి తాలూకాలో చౌకధాన్యండిపోలను, కరువుపనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేసింది.

ఈ సందర్భంగా పొదిలితాలూకా కమ్యూనిస్టుసమితి, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల తరపున దాదాపు 80 గ్రామాలలో కరపత్రాలు పంచబడినవి. 35 గ్రామ మీటింగులద్వారా విస్తృత ప్రచారం చేయబడింది.

గ్రామాలలో వ్యవసాయ కార్మికులను, పేద కార్మికులను కలుపుకున్నప్పుడు వారి బాధలు హృదయవిదారకంగా వున్నాయి.

పుల్లవరం, క్రైస్తవపాలెం, హరిజనపాలెంకు వెళ్ళినప్పుడు ఒక వృద్ధురాలు యిలా అంది. 'మా యింట్లో ఆరుగురం, సోలెడు బఠానీలు పంచాయితీవారిస్తే వేసుకొని తింటే అయిపోయినాయి. రోజంతా భారీ. ఆ రూపాయి తెచ్చుకున్నవారికేకదా సోలెడు పుచ్చేది? అదీ పుట్టడంలేదు' అని బాధతో చెప్పింది.

మరో వృద్ధుడు మధ్యాహ్నం 12 గంటలకు ముఖం కడుక్కుంటున్నాడు, కారణం తిండిలేక మెయ్యడు కడుక్కుంటే చేయనని!

ఇలాగే గోడుకొండవారి ఆగ్రహారం క్రైస్తవ పాలెంలో దేవయ్య అనే వ్యవసాయకూలీ భార్య తే 25-9-66 న ప్రసవించింది. డబ్బులేక 26 తేదీ సాయంత్రందాకా ఆమెకు మెతుకు లేదు.

పొదిలి లంగిశెట్టిపాలెం (హరిజనపాలెం) లో కుంచాల కోటమ్మ 'పొద్దుటినుంచి కూడు లేదు, అడ్డెడు దొరికితే యిప్పుడు గంజి కాయగున్నాం' అని (సెప్టెంబరు 30) నాటి సాయంత్రం 4 గంటలకు చెప్పింది.

ఇవి మచ్చుకు మాత్రమే ఉదాహరణలు ప్రతి గ్రామంలో పేద ప్రజల పనులులేక, విపరీత దరలకు ధాన్యాన్ని కొనలేక దినమస్తులుంటున్నారు.

అక్టోబరు 1 న తేదీన తాలూకా నలుమూలల నుండి దాదాపు 30 గ్రామాల నుండి 400 మంది వ్యవసాయ కార్మికులు రైతులు, వారి ప్రతినిధులతో పూరేగింపుగా తాలూకా తహశీలుదారు దగ్గరకు వెళ్ళారు. ఊరేగింపులో శ్రీలు వనిపిండ్లనెత్తుకొని జండాలతో పాల్గొన్నారు. ఊరేగింపులో శ్రీయుతులు ఎస్. రామిరెడ్డి (ఉత్తర నెల్లూరుజిల్లా రైతు సంఘ కార్యదర్శి) యస్. వీరాస్వామిరెడ్డి (తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి) పి. బజల్ తాకా (తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి) వంకాయలపాటి వెంకటస్వామి (తాలూకా సమితి కార్యవర్గ సభ్యుడు) జి.సుబ్రహ్మణ్యం (తాలూకా సమితి కార్యవర్గ సభ్యుడు) ఎం. మదార్ వల్లి, జి. సి. యోబ్, (తాలూకా సమితి కార్యవర్గ సభ్యుడు) మరికొందరు సంఘాలనాయకులు పాల్గొన్నారు.

1 వ తేదీ సాయంత్రం 3 గంటలకు తహశీల్దారు ఆఫీసు చేరారు. కందుకూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు కూడా అక్కడకు రావటం తటస్థించింది

దాదాపు 25 గ్రామాలనుండి వేల సంఖ్యలతో వచ్చిన మహాజను తహశీల్దారుకు ఆర్. డి, ఓ.కు సమర్పించారు.

మెమోరాండంలో యిలా వుంది:

"పొదిలి తాలూకా మట్టప్రాంతమైనందున కేవలము వర్షంపై ఆధారపడి యుంటుంది. పలువూళ్లు కరువు గురియగుచున్నది. ఇటీవలి వారములో 1952, 56 సంవత్సరములలో కరువుతాండవించినది. ప్రతి సంవత్సరము ఒక పంటమంటేనే ఒక పంట పండదు.

ఈ దుర్భర పరిస్థితుల గూర్చి అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తెచ్చినా ఫలితం శూన్యం. కొత్త మెత్తటము అప్పులను రైతులకు యిచ్చిన అవి ఏ మూలకూ రాలేవు. పైగా ఈ సంవత్సరమూకూడా రైతుల భాధలు గమనించకుండా తో

# ప్రభుత్వోద్యోగుల, కార్మికుల నిరసన ప్రదర్శన : విజయవాడలో సన్నాహాలు

విజయవాడ, అక్టోబరు 4

ఈ నెల 12 వ తేదీన విజయవాడలో నిరసన ప్రదర్శన జరపడానికి నేడిక్కడ యన్. జి. జి. వో. అసోసియేషన్ హాలులో జరిగిన ప్రభుత్వోద్యోగ సంఘాల, కార్మిక సంఘాల ప్రతినిధుల సమావేశం నిర్ణయించింది.

నేటి సాయంత్రం జరిగిన ఈ సమావేశానికి విజయవాడ బ్రాంచి తంతి-తపాలా ఉద్యోగుల సమన్వయ కమిటీ కార్యదర్శి శ్రీ పి. రామమూర్తి అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో నిటీటీవర్కు గిల్డు, మున్సిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్, మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్. పి. డబ్ల్యు. డి. వర్కుషాపు యూనియన్, 3 వ తరగతి తపాలా ఉద్యోగుల యూనియన్, బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్, మున్సిపల్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల యూనియన్, 4 వ తరగతి ప్రభుత్వోద్యోగుల అసోసియేషన్, మున్సిపల్ బిల్లు కలెక్టర్ల అసోసియేషన్, హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్, ఆర్. టి. సి ఎంప్లాయీస్ యూనియన్, ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిలు ప్రతినిధులు హాజరయ్యారు.

రాష్ట్ర కౌన్సిలు పంపిన తీర్మానాన్ని పశ్చిమకృష్ణాజిల్లా ఎన్. జి. వో. అసోషియేషన్ కార్యదర్శి శ్రీ యం. చంద్రమౌళి వివరిస్తూ, తమ కోర్కెలకొరకు ఒక రోజు సమ్మె చేయాలని రాష్ట్ర కౌన్సిలు తీర్మానంలో వున్నదని, దానిని, ఈ లోపు జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి పూనుకోవాలన్నారు.

ఉద్యోగులపట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని నిరసిస్తూ శ్రీయుతులు వెల్లంకి సుబ్బారావు, బూరాడ సీతారామయ్య (ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు), మాలెంపాటి భాస్కరరావు (పి. డబ్ల్యు. డి. వర్కుషాపు), యస్. కబీర్ దాస్ (బిల్ కలెక్టర్సు అసోసియేషన్), యం. వి. రామారావు (మునిసిపల్ మినిస్టీరియల్ అసోసియేషన్), తుపాకుల సింహాచలం (మున్సిపల్ ఎంప్లాయీస్), యం. అప్పయ్య (మున్సిపల్ టీచర్సు), సి. రామమోహన్ (బ్యాంకుఎంప్లాయీస్ ఫెడరేషన్), వి. ధర్మారావు (టీచర్సు గిల్డు), కె. గోపాలకృష్ణ (హైవేస్), సి. హెచ్. సుబ్బదేవ్ (ఆర్. టి. సి), యం. వి. సుబ్బయ్య (దక్షిణ రైల్వే). పి. రామమూర్తి యస్. యం. గాలిబ్, పి. విరలమూర్తి (తంతి-తపాలా) యం. నాగేంద్రం. యం. చంద్రమౌళి(యస్.జి.జి.వో.) సి. వీరాస్వామి, జి. శ్రీనివాసమూర్తి (4 వ తరగతి ప్రభుత్వోద్యోగులు) లను ఎన్నుకున్నారు.

ఈ సమన్వయ కమిటీ పశ్చిమ కృష్ణా జిల్లాను వర్తిస్తుంది.

ఇంకా యితర సంఘాలనుంచి సభ్యులను కమిటీలోకి కోఆప్ట్ చేసుకోవడానికి సమన్వయ కమిటీకి సమావేశం అధికారం యిచ్చింది.

## తెనాలిలో కార్మిక, ఉద్యోగుల సమన్వయ కమిటీ

తెనాలి, అక్టోబరు 4

తమ న్యాయమైన కోర్కెలను సాధించుకొనడానికిగాను రాష్ట్రవ్యాపిత ఉద్యమంలో భాగంగా ఆందోళన సాగించడానికి ఈరోజు సాయంత్రం 6 గంటలకు తెనాలిలో వివిధ కార్మిక సంస్థల ప్రతినిధుల, ప్రభుత్వోద్యోగ సంస్థల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శ్రీ దొప్పలపూడి సాంబశివరావు అధ్యక్షత వహించారు. మొత్తం దాదాపు 60 మంది ప్రతినిధులు యీ సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ ముత్తీపు మాధవాచార్య, శ్రీ వేమూరి సుబ్బారావు, శ్రీ వల్లూరి నటరాజు తదితరులు ప్రసంగించారు. ఈ దర నాంకితరావు కన్వీనరుగా, 17 మందితో సమన్వయ కమిటీని యేర్పరుచుకొన్నారు.

ఈనెల 7 సాయంత్రం 6 గంటలకు, కామేశ్వరి కంకరుని నిత్రం నుంచి, ఊరేగింపు జరపాలనీ, యింటిలో పనిచేసే కార్మికులు ప్రభుత్వోద్యోగులు పాల్గొనాలనీ, యీ ఊరేగింపును జయప్రదం చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

## కాశ్మీర్‌లో పాక్ ఉల్లంఘనలు

శ్రీనగర్, అక్టోబరు 4

గత సంవత్సరం భారత-పాకిస్తాన్ సంఘర్షణ జరిగిన తర్వాత జమ్మూ మండలంలో హీరానగర్, చాంబ్ సరిహద్దు ప్రాంతాలలో, భారత భూభాగంపై నలుగురోజుల ఉల్లంఘనలు జరిగాయని, రాష్ట్ర శాసనసభలో, ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ నేడు చెప్పారు. ఇవి స్వల్పమైనవి అన్నారు. అంతకంటె ఎక్కువలు యివ్వలేమని అన్నారు.

నై పిలిపినో తెలుగు కొండలపై 1000 మందిని ఖతమ్ చేశారట.

## పంజాబ్, హరియానా ముఖ్యమంత్రుల ఎన్నిక అక్టోబరు 20, 22 తేదీల్లో శాసనసభ కాంగ్రెస్‌పార్టీ సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 4

పంజాబ్, హరియానా కొత్త రాష్ట్రాలకు ముఖ్యమంత్రులను ఎన్నుకొనే విషయమై కాంగ్రెస్‌పార్టీ ఎన్నికలు ఇక్కడ అక్టోబరు 20, 22 తేదీలలో జరగనున్నాయి.

పంజాబ్ శాసనసభ కాంగ్రెసుపార్టీ అక్టోబరు 20, హరియానా శాసనసభ కాంగ్రెసు పార్టీ సమావేశం 22న జరుగుతాయి.

## సింధు నదీజలాల శాశ్వత కమిషన్ సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 4

గత వారం రోజులుగా ఇక్కడ జరుగుతున్న సింధు నదీజలాల శాశ్వత కమిషన్ సమావేశం నేటితో ముగిసింది

ఈ సమావేశంలో పాకిస్తాన్ 1965 సెప్టెంబరు - 1966 జనవరి మధ్య రావి, బియాస్, సట్లెజ్ నదుల నీటిపంపకం గురించి కొన్ని సమస్యలను లేవనెత్తినట్లు తెలుస్తుంది.

ఈ సమస్యలను పరిశీలించే ముందు ఇందుకు సంబంధించిన క్రమవిధానం. తదితర విషయాలను ముందు పరిశీలించవలసి ఉందనీ, అందుచేత వచ్చే జనవరిలో పాకిస్తాన్‌లో జరిగే సమావేశంలో ఈ సమస్యలను చర్చించవచ్చునని భారతదేశం తెలియజేసింది.

భవిష్యత్తు సమావేశాల గురించి, ఉభయ దేశాలవారు జరుపవలసిన తనిఖీల గురించి కూడా ఈ సమావేశంలో కార్యక్రమం రూపొందించారు.

విదేశీసాయాని దొంగచాటుగా చేరవేసిందన్న అనుమానంపైబొంబాయి కస్టమ్సు శాఖవారు "కోట్స్ట్రియాన్"అనే గ్రీక్ నౌకను స్వాధీన పరచుకొన్నారు.

## చైనాపై జపాన్ రాయబారి వ్యాఖ్య

న్యూఢిల్లీ, అక్టోబరు 4

ఆసియా కు చైనా ప్రమాదకారిగా వున్నదనే విషయంలో సందేహం లేదని, అయితే జపాన్‌పై యెలాంటి దాడిచేసే ప్రమాదం లేదని భారతదేశంలో జపాన్ రాయబారి యుజిరో ఇసికే నేడిక్కడ అన్నారు.

"మీది బాగా వృద్ధిపొందిన దేశం, చైనా మీపై దాడి చేస్తుందని నేను అనుకోడం లేదు" అని అన్నారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను ఆయన తన అర్హతా పత్రాలను అందజేయడానికి గత శుక్రవారం యిక్కడకు వచ్చారు.

## నేపాల్ నాయకులతో భారత ప్రధాని సంభాషణలు

కాఠ్మాండు, అక్టోబరు 4

నేడిక్కడకు వచ్చిన భారత ప్రధాని నేపాల్ రాజవంశీయులను కలుసుకొని వారితో విందు ఆరగించారు.

ఆమె నేపాల్ ప్రధానితోనూ, మిగతా మంత్రి మండలి సభ్యులతోనూ పరస్పరం ఆసక్తి కల్గిన అనేక విషయాలను గురించి ఒక అరగంట సేపు సంభాషించారు. సవివరమైన సంప్రతింపులు రేపు ఉభయం ప్రారంభమవుతాయి.

ప్రాథమిక సంభాషణల అనంతరం ఉభయ దేశాల ప్రధానులు పత్రికలవారిని కలుసుకున్నారు. అంతర్జాతీయ పరిస్థితుల గురించి యేమైనా చర్చించారా అని విలేకరులు వారి నడిగారు. సన్నిహితమైన పొరుగుదేశాల వారు కలుసుకున్నప్పుడు పరస్పరం ఆసక్తి కలిగిన విషయాల గురించి ప్రస్తావన రావడం సహజమేకదా అని నేపాల్ ప్రధాని సమాధానమిచ్చారు.

నేటిరాత్రి రాజవంశీయులు యేర్పాటు చేసిన ఒక పెద్ద విందుకు శ్రీమతి గాంధీ హాజరైనారు. భారత నేపాల్ దేశాల మైత్రి అభేద్యమైనదని ఆమె చెప్పారు. మన రెండు దేశాలకు ఉమ్మడి చరిత్ర, ఉమ్మడి భౌగోళికస్థితివున్నవి. ఉమ్మడి ప్రయోజనాలూ వున్నవని ఆమె అన్నారు.

పరస్పర దేశాలు పరస్పర సంబంధాలలో శాంతి, మైత్రి, పరస్పర సద్భావాలతో వ్యవహరించి నప్పుడే పురోభివృద్ధి సాధింపగలమని రాజమహేంద్ర చెప్పారు.

ఆయన, భారత రాష్ట్రపతిని పుద్దేశించి ప్రత్యేకంగా 'టోస్టు' యిచ్చారు.

## రెడ్‌క్రాస్ సంస్థ కార్యవర్గంనుండి చైనా వాకౌట్

జెనీవా, అక్టోబర్ 4

దక్షిణ వియత్నాం ప్రతినిధి పాల్గొంటున్నందుకు నిరసనగా నేడిక్కడ జరిగిన అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ కార్యవర్గ సమావేశం నుండి చైనా ప్రజా రిపబ్లిక్ ప్రతినిధులు వాకౌట్ చేశారు.

## పోలీసు దౌర్జన్యకాండపై న్యాయ విచారణ జరపాలి

### పార్లమెంటు కమ్యూనిస్టు, ఎస్. ఎస్. పి., ఇండిపెండెంటు సభ్యుల డిమాండ్

న్యూఢిల్లీ, అక్టోబరు 4

ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల పోలీసులు జరిపిన దౌర్జన్యకాండపై న్యాయ విచారణ జరిపించాలని, సుగ్గురు పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యులు శ్రీ యస్. యం. బెనర్జీ, శ్రీ కె. కె. వాలియర్, శ్రీ రామసేవక్ యాదవ్ నేడు డిమాండ్ చేశారు.

వారు నేడొక ప్రకటన యిస్తూ, శాంతి భద్రతలు పేరిట, ఉత్తర ప్రదేశ్‌లో, పోలీసులు జరుపుతున్న అఘాయిత్యాలు పత్రికా ప్రతినిధులతోసహా, విద్యార్థులను, ప్రజలను దాపమొపడం, తమకు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయని తెలిపారు.

పోలీసుల అఘాయిత్యాలను నిలువరించకపోతే ఉత్తరప్రదేశ్ ప్రజలు ఈ సవాల్‌ను యెదుర్కొని రాష్ట్రవ్యాపితంగా ప్రజా ఆందోళన ప్రారంభించగలరని తాము భయపడుతున్నామని తెలియచేశారు.

పోలీసు దుర్కార్యలపై న్యాయవిచారణ జరిపించడానికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి, ప్రధాని సలహా యివ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

## అక్టోబరు 9 న కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 4

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం అక్టోబరు 9 వ తేదీన యిక్కడ జరుగుతుంది.

కాంగ్రెసు అధ్యక్షుడు, ప్రధాన మంత్రి నాథ, కమిటీలో శ్రీ యు. ఎన్. ఢేబార్, జగ్జీవన్‌రామ్, చవాన్, అతుల్యఘోష్, ఎస్. కె. పాటిల్, ఎస్. ఎ. అహమ్మద్, సంజీవరెడ్డి, డి. సి. మిశ్రా, సి. బి. గుప్త, ఎమ్. నాథక్, రాజారామ్ భగత్, సింగ్‌గార్లు ఉన్నారు.

రాష్ట్రాల వారీగా శాసనసభ్యుల, పార్లమెంటు సభ్యుల స్థానాలను అభ్యర్థులను ఈ సమావేశంలో నిర్ణయిస్తారు.

## జాతివివక్ష పాటించే దేశాలపై ఆర్థిక ఆంక్షలు

### టాంజానియా, ఐక్య అరబ్ రిపబ్లిక్‌ల ముసాయిదా

ఐ. రా. స. అక్టోబరు 4

జాతివివక్ష విధానాన్ని పాటిస్తున్న రొడీషియా, దక్షిణఆఫ్రికా, నైరుతిఆఫ్రికా తదితర దేశాలపై పూర్తిగా ఆర్థిక ఆంక్షలను భద్రతా సంఘం విధించాలని డిమాండ్ చేస్తూ ఐ. రా. స. ప్రత్యేక కమిటీలో టాంజానియా, ఐక్య అరబ్ రిపబ్లిక్‌లు నిన్న సంయుక్తంగా ఒక ముసాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి

ఈ ముసాయిదాలో 16 అంశాలు వున్నాయి. దక్షిణ ఆఫ్రికా, నైరుతి ఆఫ్రికా, రొడీషియా, అంగోలా, మొజాంబిక్, పోర్చుగీస్, గినియా, కాబిందా, సావోటోమె, ప్రిన్సిపీలు, జాతివివక్షతావిధానాన్ని అనుసరించడం, మానవ హక్కులను ఉల్లంఘించడంపై ఐరాస సర్వసభ్య సమావేశం తిరిగి ఖండించాలని తెలిపారు.

ఈ విషయాన్ని గురించి చర్చించడానికి ఆఫ్రో ఆసియా రాష్ట్రాలు రేపు సమావేశమవుతాయని టాంజానియా ప్రతినిధులు వాల్టర్ విలియమ్‌సన్ వాల్డ్రెడ్ రామన్ చెప్పారు. వీరే ఈ ముసాయిదాను ప్రతిపాదించారు.

## శ్రీ చాగ్లాకు పూర్తి స్వస్థత

బొంబాయి, అక్టోబరు 5

గుండెపోటువచ్చి గతనెలలో నర్సింగ్ హోమ్‌లో చేరిన కేంద్రవిద్యామంత్రి శ్రీ చాగ్లాకు పూర్తి స్వస్థత చేకూరింది. రేపాయన హాస్పిటల్ నుంచి బయటకు వస్తారు.

మరికొంత కాలం ఆయనబొంబాయిలోని తన నివాస గృహంలోనే వుంటారు.

పూర్తి విశ్రాంతి తీసుకోమని చాగ్లాకు అయనస్నేహితులు సలహా యిచ్చారు.

# వియత్‌నామ్ యుద్ధవిస్తరణకు అమెరికా కుట్ర

## దక్షిణ వియత్‌నామ్‌కు అమెరికా సైనిక మంత్రి మాక్‌నమారా పయనం

వాషింగ్టన్, అక్టోబరు 4

అమెరికా రక్షణ మంత్రి రాబర్టు మాక్‌నమారా దక్షిణ వియత్‌నామ్ వెళ్ళనున్నారు. దక్షిణ వియత్‌నామ్‌కు ఎక్కువ సైనికులను, పంపాలనీ, డబ్బు ఖర్చుపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఈవార్త ధృవపరచడోంది.

మాక్‌నమారా శనివారం వివిధ సైనిక శాఖాధిపతుల అధ్యక్షుడు జనరల్ ఎరల్‌వీలర్‌తోను, ఇతర ఉద్యోగులతోను కలిసి దక్షిణ వియత్‌నామ్ వెళతారు. అవి రోజులపాటు అక్కడ ఉంటారు.

మాక్‌నమారా దక్షిణ వియత్నామ్ సందర్శించినపుడల్లా యుద్ధాన్ని విస్తరించేందుకు తర్కులు తీసుకొన్న విషయం పాఠకులకు విదితమే.

ఇప్పటికున్న 3,18000 సైన్యాన్ని ఇంకా పెంచే విషయమై అమెరికా రక్షణ మంత్రి అక్కడ నిర్ణయిస్తారట.

నవంబర్‌లో అమెరికాలో కాంగ్రెస్ ఎన్నికల అనంతరం యుద్ధాన్ని తీవ్రతరం చేయడానికి అధ్యక్షుడు జాన్సన్ నిర్ణయించవచ్చని అభిజ్ఞులు భావించుకున్నారు.

వచ్చే వసంతకాలంనాటికి కనీసం నాలుగు లక్షల సైన్యం వియత్నాంలో ఉంటుందని అంచనా వేస్తున్నారు.

ఇపుడు వియత్‌నామ్‌లో సంవత్సరానికి 1800 కోట్లనుండి 2500 కోట్ల డాలర్లదాకా ఖర్చు అవుతున్నదని అధికార అంచనా. ఇంకొక 1500 కోట్ల డాలర్లను అదనంగా వియత్‌నామ్ యుద్ధానికి కేటాయించాలని అమెరికా నాయకులు చర్చిస్తున్నారు.

ఈ నెలాఖరులో మనిలాలో జరిగే సమావేశానికి మాక్‌నమారా తన నివేదికను సమర్పించుతారు.

మనిలా సమావేశం అక్టోబర్ 23, 24 తేదీలలో జరుగుతుంది. దానికి అమెరికా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణ కొరియా తైవాన్, థాయిలాండ్, ఫిలిప్పైన్స్, దక్షిణ వియత్నాం ప్రతినిధులు హాజరవుతారు. అక్కడ దక్షిణ వియత్నాం గురించేగాక, ఆగ్నేయ ఆసియా గురించి కూడా ఈ రాష్ట్రాలు చర్చలు జరుపుతాయి.

## జనసంఘ్ జనరల్ కౌన్సిల్ సమావేశం

నాగపూర్, అక్టోబరు 5

అఖిలభారత జనసంఘ్ జనరల్ కౌన్సిల్ సమావేశం నవంబరు 4, 5, 6 తేదీలలో నాగపూర్‌లో జరుగుతుంది.

23 తేదీ కార్యవర్గ సమావేశం జరుగుతుంది. పార్టీ ఎన్నికల ప్రణాళికకు ఈసమావేశంలో తుదిరూపం యిస్తారు.

దాటుచేస్తున్న వీరిని పోలీసులు బలవంతంగా వ్యానులో ఎక్కించారు.

## శ్రీమతి కొలకలూరి భ్రమరాంబ నాయకత్వాన 6 వ దళం

5 వ దళం పికెటింగుదారులను అరెస్టు చేయడంతో శ్రీమతి కొలకలూరి భ్రమరాంబ నాయకత్వాన మరొక మహిళాదళం పికెటింగును ప్రారంభించింది. వీరు గేటు వద్ద తమను కార్యాలయం ఆవరణలోకి పోనివ్వాలని కోరారు. పోలీసులు దానికి నిరాకరించగా గేటును త్రోసుకొని ఆవరణలోకి ప్రవేశించడానికి ప్రయత్నించడంతోనే పోలీసులు క్రింపడి నినాదాలు చేస్తున్న మహిళా పికెటింగు దారులను వారి చేతు

(మిగతా 2 వ పేజీలో)

## అల్లాబాద్ విద్యార్థుల నిరసన

(1 వ పేజీ తరువాయి)

బస్సులను నిలిపివేస్తూ రోడ్డు రవాణా సంస్థ ప్రకటించింది.

## కళాశాల ప్రిన్సిపాల్ అంతిమ యాత్ర

విద్యార్థుల్ని కొట్టడానికి పోలీసులు కళాశాలలో ప్రవేశించినమీదట, గుండె ఆగి చనిపోయిన కాన్పూర్ సి. పి. యస్. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. యస్. సిన్హా అంతిమ యాత్రలో 10 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

శ్మశానవాటికనుండి వెళ్ళిపోయిన విద్యార్థులు మీద దీపాలు వగలగొట్టారనీ చెలిపోన్ రీగలు తెంచివేశారనీ పోలీసులకథనం. ఒకవేళ విద్యార్థులపై పోలీసులపై రాళ్ళు విసిరారని అధికారులు అన్నారు.

## ప్రిన్సిపాల్ పై పోలీస్ దౌర్జన్యం

నవాబ్‌గంజ్ ప్రాంతంలోవున్న తమ కళాశాల విద్యార్థులపైహాస్టలుపై నిన్న పోలీసులు 15 నిముషాల పాటు విచక్షణలేకుండా కాల్పులు జరిపారనీ యస్.యస్ డి. కాలేజి ప్రతినిధి పత్రికలవారితో అన్నారు.

కళాశాలలోని తన కార్యాలయంలో కూర్చునివున్న ప్రిన్సిపాల్ శ్రీ యస్. యస్. శర్మను పోలీసు జవాన్లు పట్టుకొని నృశంసంగా కొట్టారని ఆయన అన్నారు

హాస్టల్ వార్డెన్ దీక్షకూడా హాజరు ఇదే విధంగా పోలీసులు కొట్టారని ఆయన అన్నారు.

## విద్యార్థి ఫెడరేషన్ తీవ్రనిరసన

యస్. యస్. డి. కళాశాల విద్యార్థులపై పోలీసులు జరిపిన కాల్పులు, లాఠీచార్జిని తీవ్రంగా నిరసిస్తూ విద్యార్థి ఫెడరేషన్ కాన్పూర్ బ్రాంచి నేడొక తీర్మానం చేసింది.

శ్రీ జె. నారాయణ్ అధ్యక్షతన బ్రాంచి అత్యవసర విశేష సమావేశం జరిగింది.

విద్యార్థుల్ని రెచ్చగొట్టి వద్దని సమావేశం అధికార్లను కోరింది. విద్యార్థుల్ని రెచ్చగొడితే, తద్వారా రాగల పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుందని హెచ్చరించింది.

విద్యార్థులపై పోలీసులు సాగించిన అత్యాచారాలను ఖండిస్తూ కాన్పూర్ జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ మహేష్‌నిగమ్ ఒక ప్రకటన చేశారు. పోలీస్ అత్యాచారాలను ఖండించవలసిందిగా ఆయన అన్ని పక్షాలవారికి విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన

రాష్ట్రంలో సంభవించిన ఘాతుకాలపై ముఖ్య మంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ చేసిన ప్రకటనలో యిలా వుంది:

"గత కొలది రోజులుగా రాష్ట్రంలో సాగుతున్న హింసాకాండ, చట్టవిక్కరణధోరణి, ఆలోచన పనులైనవారందరికీ ఆందోళన కల్గిస్తున్నది. ఒక నిర్దిష్ట పద్ధతిలో పోలీస్ స్టేషన్లపైన, ప్రభుత్వ కార్యాలయాలపైన, జరుగుతున్న దాడులనుబట్టి. ఈ ఆందోళన నాయకత్వాన్ని సంఘ వ్యతిరేకశక్తులు చేజిక్కించుకున్నట్లు అర్థమవుతున్నది.

విద్యార్థుల సమస్యలు, ఆందోళనల పట్ల, సానుభూతితో వ్యవహరించమని రాష్ట్ర ప్రభుత్వం అధికార్లకు సూచనలు యిచ్చింది. తమ ప్రాణాలను ముప్పు వస్తున్నా అధికార్లు ప్రభుత్వ సూచనలను పాటిస్తున్నారు. శాంతి భద్రతలను కాపాడటం అనే ప్రాథమిక కర్తవ్యాన్ని ప్రభుత్వం విస్మరించి ఉరుకోలేదు. కొద్దిమంది మొత్తం రాష్ట్ర ప్రజల పనులను ఆటంకం కల్గిస్తుంటే సహించి ఊరుకోవటం జరగదు.

శాంతి భద్రతల రక్షణార్థం తప్పనిసరయి అధికారులు కొన్ని చోట్ల బల ప్రయోగం జరపక తప్పటం లేదు.

వెంటనే శాంతి వాతావరణం నెలకొనటం అవసరం. ఇందుకు విద్యార్థులు, పాఠకులు, ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు తోడ్పాలని కోరుతున్నాను."

## గుంటూరు మున్సిపల్ కౌన్సిల్

(1 వ పేజీ తరువాయి)

మాట్లాడుతూ "మున్సిపాలిటీవారు నీటి సరఫరా కాని ప్రాంతంలో 60 వేల పేద ప్రజలు నివసిస్తున్నారు. ఆ ప్రాంతాలలో నీటి సరఫరా నిమిత్తం అప్పు యివ్వమని ప్రభుత్వమునకు మునిసిపల్ కౌన్సిల్ విజ్ఞప్తులు చేసింది. ప్రభుత్వం అప్పు గ్రాంటుచేయుటకు నిరాకరించింది. ఫలితంగా ఆస్పత్రి ఖర్చు 13 లక్షల 20 వేల రూపాయలకు పెరిగింది. కనుక వెంగాయిపాలెం వద్దనున్న నీటి సరఫరాకు 6 లక్షల 34 వేల రూపాయలు వెచ్చించుటకన్న 2 లక్షల రూపాయలు వెచ్చించి సంగం కాగర్లమూడి వద్దను హెడ్ వాటర్ వర్క్సును విస్తరించ జేసిన యెడల అదనంగా 7 లక్షల గాలన్ల నీరు సరఫరా చేయుటకు అవకాశ మేర్పడుతుంది. స్తంభాల గుడిపాడు మున్నగు ప్రాంతములకు పైపులు నీటి సరఫరా చేయవచ్చు. నీరు సరఫరా కాని ఆ ప్రాంతములకు వెంటనే నీటిని సరఫరా చేయుటకు పైపులైన్లను వేయుటకు పూనుకొనుట సమంజసం" అని సూచించారు.

అధికారపక్ష సభ్యులు శ్రీ తిరుపతయ్య శ్రీ చావలి సూర్యనారాయణ, సలాం నాహెల్లు మాట్లాడుతూ అందులో 24 లక్షల రూపాయలు టాంకునిర్మాణమునకు వెచ్చించబడునని, మిగిలిన డబ్బుతో వెంగళాయిపాలెం నీటిసరఫరాకు వెచ్చించుట వలన 1 లక్ష 50 వేల గాలన్లు అదనంగా నీటిసరఫరా అవుతుందని సాంకేతికనిపుణులైన ఇంజనీర్లు చెప్పారని, కనుక ప్రతిపక్ష సభ్యులు తమ వాదనను ఉపసంహరించుకొని, తీర్మానమును బలపరచాలని అన్నారు. ప్రతిపక్ష సభ్యులు శ్రీ మల్లయ్యలింగంమాట్లాడుతూ కొందరు నివాసులు 50 వేలగాలన నీటిసరఫరాక్రమే సరఫరా అగునని చెప్పారు. ఇంతటి ముఖ్యమైన విషయంపై చర్చ జరుగుచున్న సమయంలో అధికారపక్ష సభ్యులు 10 మంది మాత్రమే సభలో వున్నారని, కాన అధికార పక్షంవారు మంచుపట్టుపట్టక అందరూ

## పెరంబూర్ కోచ్ ఫ్యాక్టరీ ప్రగతి

బొంబాయి, అక్టోబరు 5

పెరంబూర్ కోచ్ ఫ్యాక్టరీలో యిప్పటికి గత 11 ఏండ్లలో వేయికోచ్‌లు ఉత్పత్తి అయినాయి.

ప్రస్తుతం ఫ్యాక్టరీ సంవత్సరానికి 700 కోచ్‌లను ఉత్పత్తి చేయగల శక్తిని సంపాయించిందని జనరల్ మేనేజర్ శ్రీ ఎ. హైద్రీ అన్నారు.

ఈ ఫ్యాక్టరీలో నిర్మితమయిన కోచ్‌లు చాలా బాగుంటున్నాయనీ, ప్రయాణ సదుపాయాలలో కూడా ప్రయాణీకులకు ప్రాణహానీ చాలా తక్కువగా కలుగున్నవని ఆయన అన్నారు.

## సమ్మె బ్యాలెట్

హైద్రాబాద్, అక్టోబరు 5

వేతనాలలో, 30 శాతం తాత్కాలిక అలవెన్సులు పెంచాలనీ, తదితర కోర్కెలను సాధించుకోవడానికి రాష్ట్ర వ్యాపితంగా, బ్యాలట్ సమ్మెను జరపడానికి ఆర్. టి. సి. ఉద్యోగులు నిశ్చయించారని హైద్రాబాద్‌శాఖ ఆర్. టి. సి. ఉద్యోగులసంస్థ కార్యదర్శి శ్రీ రాయల మోహన్‌రావు నేడిక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో చెప్పారు.



అంగీకారయోగ్యమైన సంగంజాగర్లమూడి హెడ్ వాటర్ వర్క్సు అభివృద్ధికి సంబంధించినంతవరకూ వున్న 1 నుండి 7 అంశములవరకూ ఏకగ్రీవంగా ఆమోదించి మిగిలిన భాగాన్ని కౌన్సిల్ సభ్యులు సాకల్యంగా పరిశీలించి నిర్ణయించుటకుగాను వాయిదా వేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను" అంటూ అధికార పక్ష సభ్యులకు విజ్ఞప్తి చేశాడు.

అధ్యక్షుని స్థానంలో వున్న వైస్ చైర్మన్ శ్రీ అంకమ్మ ఈ సూచన బాగానే వున్నదనీ అట్లానే చేస్తాం అన్నారు. ఎక్కడ వైస్ చైర్మన్ ప్రతిపక్ష సభ్యుల సూచనను అంగీకరిస్తారోనన్న కంగారుతో అధికారపక్ష సభ్యులు శ్రీ సలాం సాహెబ్ శ్రీ తిరుపతయ్యలు దుమ్కుకొనసు, ఒప్పుకొనసు అంటూ కేకలు వేశారు.

శ్రీ కనపర్తి నాగయ్య లేచి అధ్యక్షులు నిర్ణయాన్ని అంగీకరించినందులకు సంతోషం. ఆ మాటకు కట్టుబడి సంగం జాగర్లమూడి హెడ్ వాటర్ వర్క్సుకు సంబంధించిన అంశములన్ను తీర్మానంలోని 1 వ అంశమునుండి 7 వ అంశమువరకు ప్రస్తుతం ఆమోదించి, తరువాయి అంశములను సభ్యుల సాకల్య పరిశీలనకు నాను మరొక సమావేశం ఏర్పాటుచేస్తే తొందరపాటు నిర్ణయమునకు పూనుకున్నారన్న భావంకల్గకుండాపోతుంది"అని విజ్ఞప్తిచేశారు.

కానీ అధ్యక్షులు అధికారపక్ష సభ్యుల కేకలకు బెదిరి మొత్తం తీర్మానాన్ని ఓటింగ్ పెట్టుటకు పూనుకున్నారు.

వైస్ చైర్మన్ పక్షమున వైఖరికి నిరసనగా కౌన్సిల్ హాలులోని ఆవరణకు ప్రతిపక్ష సభ్యులంతా వాకౌట్ చేశారు.

అనంతరం అధికారపక్షసభ్యులు 12మంది సర్టిఫికేట్ తీర్మానం ఏకగ్రీవంగా ఆంగీకరించినట్లు మినిట్స్ పుస్తకంలో రాసుకున్నారు.

## ఆర్. టి. సి.

(1 వ పేజీ తరువాయి)

యస్ ప్రతినిధులు సంప్రతింపులు జరిపారు.

డివిజనల్ కంట్రోలర్ వైఖరి, కార్మికుల కోర్కెలను తీర్చేదిగా లేని కారణంతో, నిరాహారదీక్ష కొనసాగించవలసి వచ్చింది. ఈ విషయంపై పై అధికారులు తగుచర్యలు తీసికొని, కార్మికుల కోర్కెలను పరిష్కరించకపోతే, యిక్కడి కార్మికులు తగు కార్యాచరణకు ఎర్పాట్లు చేయాలని నిశ్చయించారు.


తెన్నీ పైలెట్ స్విచ్

మరియు ఉపసాధనములు

క్వాలిటీ, సర్వీసు మరియు

పని విధానమునకు యోగ్యమైనది.


## కావలెను

ఒక వ్యాపారసంస్థ అఫీసుకొరకు విజయవాడలో 2,000 చదరపుఅడుగులకు తక్కువ కాకుండా వున్న ఏరియాలో ప్రత్యేకమైన బంగాలా ఒకటి కౌలుకు కావలయును. వివరములతో బాక్స్‌నెం. 112 C/. విశాలాంధ్ర, విజయవాడ.4 కు 15-10-1966 లోగా దరఖాస్తు చేయవచ్చును.


"మా వంటచెరకు ఖర్చుతగ్గింది మీరు తెలుసా! లికోకి కృతజ్ఞతలు"

లికో-స్వల్పమైన దర. ఉపయోగించటం తేలిక, పొగలేని గృహసంబంధమైన వంటచెరకు, ఏ రకమైన వంట పాత్రకైనా తగినట్టిది.

లికో

కాలాన్ని మరియు ధనాన్ని పొదుపు చేస్తుంది.



చిన్న లికో ముక్కలను ఎన్నుకోండి

ఆ ముక్కలను మీ కుంపటిమీద బల్లని పొరలా అమర్చుకోండి

ఈ లికో పొరను అంటించండి

ఆ పొర అంటుకొని మండటం ప్రారంభం కాగానే క్రమంగా లికోను చేర్చండి

LECO

నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్, నైవేలి-1.

FDS NLC 713 TB

## యుగోస్లావియా కమ్యూనిస్టు లీగ్ అధ్యక్షుడుగా టిటో

బెల్‌గ్రేడ్, అక్టోబరు 4

యుగోస్లావియా కమ్యూనిస్టు లీగ్ అధ్యక్షులుగా మార్షల్ టిటోను పార్టీ కేంద్ర కమిటీ ఎన్నుకున్నది

ప్రధాన కార్యదర్శి పదవిని కేంద్ర కమిటీ రద్దుచేసింది. 1937 నుంచి టిటో ప్రధాన కార్యదర్శి పదవిలో వున్నారు.

ఇంతవరకు వుంటున్న 19 మంది సభ్యులుండే ఉన్నతాధికార కేంద్ర కార్యనిర్వాహకవర్గాన్ని రద్దుచేసి 35 గురితో అధ్యక్ష వర్గాన్ని ఎన్నుకున్నది.

ఈసారి 11 మందితో కొత్తగా ఏర్పాటు చేసిన కార్యనిర్వాహకవర్గంలో 10 మంది కొత్త సభ్యులు.

### తొలిదార

అధికార వికేంద్రీకరణ, పార్టీ అంతరంగిక ప్రజాస్వామ్యం అభివృద్ధికి తేయోతగ్గ చర్యల గురించి యుగోస్లావియా కమ్యూనిస్టు లీగ్ కేంద్ర కమిటీ ఈ రోజు యిక్కడ చర్చలు ప్రారంభించింది.

కేంద్ర కమిటీలో మొత్తం 155 మంది సభ్యులున్నారు. బహుశా ఈ సమావేశం రెండురోజులు జరుగుతుందని భావిస్తున్నారు.

అధికార వికేంద్రీకరణ, పార్టీ అంతరంగిక ప్రజాస్వామ్యం అభివృద్ధిని గురించి కేంద్రకమిటీ నియమించిన కమిషన్ అనేక సూచనలు చేసింది. వాటిని ఇప్పుడు కమిటీ పరిశీలిస్తుంది

19 మంది సభ్యులతో వుండే ఉన్నతాధికార కేంద్ర కార్యనిర్వాహక వర్గం అధికారాలను తగ్గించాలని కమిషన్ చేసిన సూచనలలో ముఖ్యమైనది.

కార్య నిర్వాహక వర్గం కంటే అధ్యక్ష వర్గం విస్తృతంగా వుండాలని అందులో కేంద్ర కమిటీ సభ్యులకు ఇతరేతర ప్రాతినిధ్యం వుండాలనీ, తద్వారా పార్టీ నిర్ణయాలలో కేంద్ర కమిటీ సభ్యులకు ఎక్కువ పాత్రవుండేటట్లు చూడాలనేదికాకుండవనిపారను.

ప్రధాన కార్యదర్శి పదవిని, మూడు అధిస్టైజింగ్ కార్యదర్శుల పదవులను రద్దు చేయాలని మూడవ సూచన.

## రాజస్థాన్‌లో భీకర క్షామం

### పలు ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడి

రాయపూర్, అక్టోబరు 5

వర్షాభావం కారణంగా రాజస్థాన్‌లో 30 లక్షలమంది ప్రజలు కరువుబారినపడే స్థితి దాపురించింది.

దీనితోటు రాష్ట్రంలోని పలుప్రాంతాల్లో మంచినీటికికూడా ఎద్దడి యేర్పడుతూవుంది. మూడు మొదలు 8 మాసాల వరకు ఈస్థితి కొనసాగవచ్చని అంచనావేస్తున్నారు. జయపూర్, ఉదయపూర్, నగౌర్లో యిప్పటికే దుర్భరంగావుంది.

రాష్ట్రప్రభుత్వం వివిధ జిల్లాలలో మంచినీటి సదుపాయాలు కల్పనకోసం జిల్లా కలెక్టర్లకు పది లక్షల రూపాయల మొత్తం అందజేసింది.

అన్య రాష్ట్రాల్లో పశుగ్రాసం ఖరీదు చేసేటందుకోసం ప్రభుత్వం ఒక ప్రత్యేక శాఖను యేర్పాటు చేసింది. డుంగర్‌పూర్, బాన్స్‌వారా, ఉదయపూర్, జయసాల్మేర్, బార్మర్ జిల్లాల్లో ఒక లక్షమంది ప్రజలకు మాత్రమే అధికారులు కరువుసహాయాలు యిస్తుండగలిగారు.

నాలుగుజిల్లాల్లో కరువు పరిస్థితి అతి విషమంగా వుందనీ, మరో తొమ్మిది జిల్లాల్లో పంటలు పూర్తిగా పోయాయని జిల్లాకలెక్టర్లు రాష్ట్రప్రభుత్వానికి నివేదికలు అందజేశారు.

## తూర్పు పాకిస్తాన్ తుఫాన్ బీభత్సంలో 2 వేల మంది మృతి

ఢాకా, అక్టోబరు 4

తూర్పు పాకిస్తాన్ తీర ప్రాంతాలలోను, తీర దీవులలోనూ, మొన్నటి భీకర తుఫాన్‌కారణంగా 1500 నుండి 2 వేలమంది వరకు మరణించారని నేడిక్కడ అనధికార వర్గాలవారన్నారు.

328 మంది చనిపోయారని అధికారులు ప్రకటించారు.

కాండ్‌ఫల్ దీవినుండి పాకిస్తాన్ వచ్చిన ప్రయాణీకుల ద్వారా అందిన సమాచారాన్నిబట్టి ఆ ఒక్క దీవిలోనే వేయిమంది మరణించినట్లు తెలుస్తున్నది.

హాతియా దీవిలో ఈరోజు వార్తా సంబంధాలు పునరుద్ధరింప ఒడినాయి.

సహాయ కార్యక్రమాలను ఎప్పుడు చేయటం కోసం తూర్పుపాక్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.

## హనుమాన్ పేట పాఠశాలకు దక్షిణామూర్తి పేరు

విజయవాడ, అక్టోబరు 4

విజయవాడలోని హనుమాన్ పేట అప్పర్ ప్రైమరీ పాఠశాలకు శ్రీ దాసరి దక్షిణామూర్తి పేరు నామకరణం చేయడానికి నేటి నామకరణం విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ తీర్మానించింది.

ఈ పాఠశాలను బాలికల ఉన్నత పాఠశాలగా మార్చుచేయడానికి ప్రభుత్వం అలా మతించినదని, అయితే వాస్తవంగా అనుమార్చువెంటేవరకు ఆ పాఠశాల దాదాపు శ్రీ దక్షిణామూర్తి మున్సిపల్ అప్పర్ ప్రైమరీ పాఠశాలగా ఉంటుందనీ, మార్చుతెచ్చిన అనంతరం దాదాపు శ్రీ. దక్షిణామూర్తి మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలగా వ్యవహరించబడుతుందని ఆ తీర్మానంలో తెలిపారు.

ఈ తీర్మానాన్ని మున్సిపల్ చైర్మన్ శ్రీ ఖుమాన్ ప్రవేశ పెట్టారు.

ఆయన మృతికి మున్సిపల్ కౌన్సిలు గాఢ సంతాపాన్ని వ్యక్తపరచి, వారి కుటుంబానికి తమ విధానాన్ని తెలిపింది.

సంతాప సూచకంగా మున్సిపల్ కౌన్సిలు సభ్యులు 3 నిముషాలు మౌనాన్ని పాటించారు.

ఆయన ఆకస్మిక మరణానికి సంతాపాన్ని వ్యక్తంచేస్తూ మునిసిపల్ కార్యదర్శి సి.నరేంద్రనాథ్, కౌన్సిలు సభ్యులు శ్రీ యిరుమాలి, వి.రాఘవయ్య, ఎ.రాఘవేంద్రరావు, అప్పలస్వామి, యు.జగన్నాథం, కె. హనుమయ్య, పి. ప్రభాకరరావు, అప్పల పాటి సత్యనారాయణరావు, పి.వి. అప్పారావు ప్రసంగించారు. (వి. వి.)

# అవినీతిని పెంచిపోషించే కాంగ్రెసునుండి ప్రజల విముక్తి

### తక్షణం సాధించాలని శ్రీ హుమాయూన్ కబీర్ ఉద్బోధ

కలకత్తా, అక్టోబరు 5

అవినీతిని పెంచి పోషిస్తున్న పాలక కాంగ్రెస్‌పార్టీని అధికారం నుండి తొలగించి, అన్యాయాల నుండి, అత్యాచారాలనుండి దేశ ప్రజలకు విముక్తి కల్పించడం అవసరం అని మాజీ కేంద్ర మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ నిన్న హుగ్లీ జిల్లాలో బంగ్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఒక పెద్ద బహిరంగసభలో చెప్పారు.

పాలకపార్టీ అవినీతిని, అవినీతి పరుల్ని పెంచి పోషిస్తున్నది, న్యాయ నీతులను కేవలం అనుమానం మీద, ఎలాంటి సాక్ష్యధారాలు లేకుండానే కాలు కదకటాం చెనక్కు వంపుతున్నది, అని ఆయన అన్నారు.

వచ్చే సాధారణ ఎన్నికల్లో వామపక్ష పార్టీలు అధికారంలోకి వస్తే, అవినీతి పరులకు పరిపాలనా వ్యవస్థ ఎలాంటి స్థానమూ లేకుండా చేయడం ధ్యేయం అని ఆయన అన్నారు. సత్యం, న్యాయం అనే సూత్రాలకు కట్టుబడి వ్యవహరించే నిజమైన ప్రజాపాలన మన దేశానికి అవసరం. అవినీతి పంకిలంలో దిగబడిపోయినా యే జాతిగానీ, ఎక్కువకాలం మనజాలదు అని శ్రీ కబీర్ హెచ్చరించారు.

పాలకపార్టీ లోపాయికారీగా వారితో ఒప్పందం చేసుకొని, దేశంలోని పెట్టుబడిదారీ వర్గాన్ని పెంచిపోషిస్తూవుంది. అని బంగ్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అజయ్ ముఖర్జీ తమ ప్రసంగంలో చెప్పారు.

ఈ సభలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. ఘోష్ కూడా ప్రసంగించారు. దేశీక నిరుపేద తరగతుల మధ్య వివరీతమైన ఆర్థిక వ్యత్యాసాల్ని దూపుమాపకుండా సోషలిజం గురించి వల్లించటం వట్టి దగా అని ఆయన అన్నారు.

## పతనావస్థలో పడ్డ కాంగ్రెస్

### లోహియా పత్రికా గోష్ఠి

హైదరాబాద్, అక్టోబరు 4

క్రమంగా కాంగ్రెస్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నదని, దేశ ప్రజలుకాంగ్రెసేతరప్రత్యామ్నాయ ప్రభుత్వం కోసం ఆతురత చెందుతున్నారని నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ యస్. యస్. పి. నాయకుడు డాక్టర్ రామ్ మనోహర లోహియా అన్నారు.

ఏ ఒక్క పార్టీ కాంగ్రెస్‌ను గద్దె దించి, అధికారాన్ని చేజిక్కించుకో లేకపోయినా, ప్రతిపక్ష పార్టీలు చేతులు కలిపితే ఆ కార్యాన్ని సాధించటం కష్టంకాదని చెప్పారు.

ప్రతిపక్షాల ఓట్లు చీలకుండా చూడటానికి జరుగుతున్న యత్నాలు ఇంకాపూర్తిగా జయప్రదం కాలేదని ఆయన అన్నారు.

మొట్టమొదట రాష్ట్రంలో యేర్పడిన కాంగ్రేసేతర ప్రభుత్వాలు, అంతకు ముందు నుంచీవున్న కాంగ్రెస్ ప్రభుత్వం కంటే మేలయినవని ప్రజలకు తెలిసేటట్లువని చేయాలని అన్నారు.

అధికారంలోకి వచ్చిన 8 నెలలోనే కేంద్రంలోవున్న కాంగ్రెస్ ప్రభుత్వంతో, కాంగ్రెసేతర రాష్ట్రప్రభుత్వం ఢీకొనాలని తన అభిప్రాయం కాదని, కాంగ్రెస్ పెత్తనంకంటే, కాంగ్రెసేతర ప్రభుత్వం అధికారంలో వుండటం మెరుగని ప్రజలు భావించారంటే, అంతటితో కాంగ్రెస్ పతనం ప్రారంభమయి నట్లేనని తెలిపారు.

కాంగ్రెసేతర ప్రభుత్వం గురించి ప్రతిపక్షాలు తీవ్రంగా ఆలోచించాలన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వం అంటే ఏమిటి. అనే విషయమై బహిరంగ చర్చ జరగాలని సూచించారు.

యు. పి. లో కాంగ్రెస్‌లో పతనం శాంతంగా మార్పుచేయడానికి ప్రభుత్వం అలా మతించినదని, అయితే వాస్తవంగా అనుమార్చువెంటేవరకు ఆ పాఠశాల దాదాపు శ్రీ దక్షిణామూర్తి మున్సిపల్ అప్పర్ ప్రైమరీ పాఠశాలగా ఉంటుందనీ, మార్చుతెచ్చిన అనంతరం దాదాపు శ్రీ. దక్షిణామూర్తి మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలగా వ్యవహరించబడుతుందని ఆ తీర్మానంలో తెలిపారు.

ఈ తీర్మానాన్ని మున్సిపల్ చైర్మన్ శ్రీ ఖుమాన్ ప్రవేశ పెట్టారు.

ఆయన మృతికి మున్సిపల్ కౌన్సిలు గాఢ సంతాపాన్ని వ్యక్తపరచి, వారి కుటుంబానికి తమ విధానాన్ని తెలిపింది.

సంతాప సూచకంగా మున్సిపల్ కౌన్సిలు సభ్యులు 3 నిముషాలు మౌనాన్ని పాటించారు.

ఆయన ఆకస్మిక మరణానికి సంతాపాన్ని వ్యక్తంచేస్తూ మునిసిపల్ కార్యదర్శి సి.నరేంద్రనాథ్, కౌన్సిలు సభ్యులు శ్రీ యిరుమాలి, వి.రాఘవయ్య, ఎ.రాఘవేంద్రరావు, అప్పలస్వామి, యు.జగన్నాథం, కె. హనుమయ్య, పి. ప్రభాకరరావు, అప్పలపాటి సత్యనారాయణరావు, పి.వి. అప్పారావు ప్రసంగించారు. (వి. వి.)

## బల్గేరియా ప్రధాని పారిస్‌కు పయనం

పారిస్, అక్టోబరు 4

బల్గేరియా ప్రధాని టిపికోవ్ వచ్చే వారం ఫ్రాన్సులో అధికార పర్యటన జరుపుతారు. ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం యీయన పారిస్‌కు వెళ్ళడం ఇది ప్రథమ పర్యాయం. ఫ్రెంచి అధ్యక్షుడు డీగాల్‌తో, తదితర నాయకులతో బల్గేరియా ప్రధాని చర్చలు జరుపుతారు. తూర్పు యూరప్‌లో రాజ్య, రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలను బలపరచుకోడానికి ఫ్రాన్సు ప్రయత్నించుతోంది.

ముఖ్యంగా జర్మనీ, యూరప్ రక్షణ సమస్యల గురించి ఈ సంబంధాలను బలపరచుకోడానికి ఫ్రాన్సు ప్రయత్నిచుతూంది.

రికీ ఒకేరకమయిన విద్య గరపాలన్నారు,

వ్యక్తం ఖర్చులపై అంకెలు పెట్టాలని, అవినీతి పర్యంతపై వివరణ జరపటానికి కమిషన్‌ను నియమించి, అవినీతి పద్ధతుల ద్వారా సంపాయించిన ఆస్తుల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సూచించారు.

# వేతనాలు, ఆదాయాల స్తంభన: చట్టబద్ధం చేసేందుకు బ్రిటిష్ మంత్రివర్గ నిర్ణయం

బ్రైటన్ (ఇంగ్లాండ్), అక్టోబరు 4

బ్రిటిష్ మంత్రిమండలి యీ రోజు రాత్రి ఇక్కడ సమావేశమై వేతనాల - ఆదాయాల స్తంభన విధానాన్ని చట్టబద్ధం చేయాలని తీర్మానించింది.

గత పది వారాలుగా యీ విధానాన్ని స్వచ్ఛంద పద్ధతిమీద అమలు జరిపించేందుకు లేబర్ ప్రభుత్వం ప్రయత్నించుకూవచ్చింది.

అయితే, యిందుకు అటు యజమానుల నుండి గానీ, తమ నాయకత్వం క్రిందనే వున్న కార్మికోద్యమం నుండి గాని లోబ్దాటు లభించే సూచనలు కానరాకపోగా, విల్సన్ ప్రభుత్వం ఈ విధానానికి శాసన రూపం యివ్వాలని నిర్ణయించింది.

మంత్రివర్గంచేసిన యీనిర్ణయానికి రాణీ అనుమతి పొందాల్సి వుంటుంది. ఆమెఅనుమతి ముద్ర పొందేసరికి మంత్రివర్గ సభ్యులు వెంటనే బయలుదేరి నిశ్చయించారు. ఆమె ప్రస్తుతం స్కాట్లాండ్‌లో విశ్రాంతి తీసుకుంటున్నది.

### లేబర్ పార్టీ సభలో విల్సన్ ప్రసంగం

తన ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించుకుంటూ ప్రధాని విల్సన్ ప్రస్తుతం బ్రైటన్‌లో జరుగుతున్న లేబర్ పార్టీ వార్షిక సభలో ఒక సుదీర్ఘమైన ప్రసంగం చేశారు.

బ్రిటన్ తన ఆర్థిక వ్యవస్థను, అంతర్జాతీయ రంగంలో ప్రతిష్ఠను పెంచుకొనేందుకు ఈ చర్య అత్యవసరమని ఆయన చెప్పారు. దేశంలో స్వాభావిక నిరుద్యోగం పెరగ దేస్థితిని గానీ, పారిశ్రామిక రంగం స్తంభించి పోయే స్థితినిగానీ తన ప్రభుత్వం సహించదల్చాలు. దేశరక్షణ పటిష్టమైన విదేశాంగ విధానమూ రెండూ ఆర్థిక సౌష్ఠవంపైనే ఆధారపడి వుంటవన్నారు.

బ్రిటిష్ కార్మికోద్యమం 19 వ శతాబ్దం నాటి బూజుపట్టిన భావాలను వదులుకొని కొత్త పరిస్థితులకు అనువుగా పనిచేయడం నేర్చుకోవాలని ఆయన తన పార్టీ అనుచరులకు హితవు చెప్పారు.

## పసిఫిక్‌లో ఫ్రాన్స్ అణుపరీక్షలు పూర్తి

పారిస్, అక్టోబరు 4

నేటితో పసిఫిక్‌లో జరుగుతున్న ఫ్రాన్స్ అణుపరీక్షలు పూర్తయినాయి. ఈ నీరాటి మొత్తం 6 అణ్వస్త్రపరీక్షలను ఫ్రాన్స్ జరిపింది.

"ఒకే ఒక సెట్టులో 25 రోజులలో నిర్మించిన. మహోన్నత తొలి తెలుగు చిత్రం !!!

శ్రీ కృష్ణసాయి ఫిలింస్...

మనసే మందిరం

కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం
శ్రీధర్

నిర్మాత
యర్రా అప్పారావు

స్టూడియో
శ్రీసారథి
(హైదరాబాద్)

...శ్రీ ఫిలింస్...

రచన: ఆచార్య ఆత్రేయ. సంగీతం: M.S.విశ్వనాథన్, ఫోటోగ్రాఫీ: బాలు, కళ: గంగా, కూర్పు: N.M.శంకర్, స్టిల్స్: అరుణాచలం


విశాలాంధ్ర విశాల పబ్లిషింగ్ హౌస్ తరపున పబ్లిషర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆంధ్ర ప్రింటర్స్, విజయవాడ-4. ప్రధాన సంపాదకులు ఏటుకూరు బలరామమూర్తి.